మారుతి మైరావణ సంగ్రామము

[ఐదంకముల నాటకము]

గ్రంథకర్త:

పురూరవ, సంపూర్ణరామాయణము, సీతాకళ్యాణము, మారుతీవిజయము, వీరభద్రవిజయము, కాంతామతి, జగన్మోహన, పత్నీశోక బాంధవము, ఇత్యాది నాటక కర్తయగు

గూడూరు కోటీశ్వరరావుగారు

కృతికర్త:

బ్రహ్మశ్రీ గుంటూరు బ్ర. శాస్త్రిగారు

కాకాని

మొదటి కూర్పు 1000 ప్రతులు



పబ్లిషర్సు:

గూడూరు ప్రచురణాలయము

జి. టి. ఆర్. వేజండ్ల,

గుంటూరు జిల్లా.

శ్రీ భవానీ ముద్రాలయము, తెనాలి.

1924

[వెల రు. 0—12—0

రాజపోషకులు

మహారాజరాజశ్రీ శ్రీరాజా సురభి లక్ష్మారావుబహద్దరుగ
[illegible] సంస్థానాధీశులు

మహారాజశ్రీ కొండమూరి శ్రీరాములుగారు వకీలు,
,, [illegible] సుబ్బారావుగారు [illegible]
,, నేరెళ్ల వెంకటసుబ్బారావుగారు మర్చంటు,
,, మాకా వెంకటరత్నంగారు బి. ఏ. మిల్లు డైరక్టరు
,, కూడూరు శివయ్యగారు ల్యాండ్ హోల్డర్
,, కూడూరు రాఘవరావుగారు ,,
,, కూడూరు [illegible]య్యగారు ,,
,, కూడూరు శేషయ్యగారు ,,
,, [illegible]గారు ,,
,, [illegible]గారు ,,
,, [illegible]గారు
,, [illegible] రాజుగారు ల్యాండ్ హోల్డర్
,, [illegible]య్యగారు ,,
,, [illegible]గారు [illegible]
,, [illegible]గారు ల్యాండ్ హోల్డర్
,, [illegible] వెంకట[illegible]గారు ,,
,, [illegible] శివయ్యగారు ,,
,, [illegible]య్యగారు ,,
,, [illegible]య్యగారు ,, [illegible]
,, [illegible] సుబ్బయ్యగారు ,,

పోషకులు

మహారా॥శ్రీ వెనుమూడి శేషయ్యగారు నేటివ్ డాక్టర్.
,, వెనుమూడి బుచ్చివెంకయ్యగారు నేటివ్ డాక్టరు
,, ముత్తావరపు వెంకటకృష్ణయ్యగారు ల్యాండ్ హోల్డర్
,, సుంకర చినరాజయ్యగారు ,,
,, తేళ్ళ నాగయ్యగారు ,,
,, కేశరాజు మురహరిరావుగారు ,,
,, శంభాన సూర్యనారాయణగారు
,, నంగావు సుబ్బయ్యగారు

సహాయులు



మహారాజశ్రీ గుడివాడ వెంకటసుబ్బయ్యగారు	వర్తకులు	[illegible]
,, వెలగా బసవయ్యగారు		,,
,, గుడివాడ లక్ష్మీనరసింహంగారు	,,	[illegible]
,, దివి తిరుమలాచార్యులగారు		[illegible]
,, నాగమోతు రాఘవయ్యగారు	(గ్రామమునసబు)	[illegible]
,, కోట బ్రహ్మయ్యగారు		[illegible]
,, రెడ్డి నాగభూషణముగారు	వర్తకులు	[illegible]
,, కొమ్మూరు వగసయ్యగారు	,,	రేపల్లె
,, వల్లభాడి పున్నయ్యగారు		తెనాలి
,, కూచిమంచి నరసింహముగారు	వర్తకులు	తెనాలి
,, వాశిలి వెంకయ్యగారు		[illegible]
,, వేదాంతం సీతారామయ్యగారు		చేబ్రోలు
,, పొన్నపల్లి విశ్వనాథరావుగారు		గుంటూరు
,, వాసిలి వీరరాఘవయ్యగారు		చేబ్రోలు
,, వాసిరెడ్డి వెంకటకృష్ణయ్యగారు	ల్యాండ్ హోల్డర్	నంబూరు
,, మేదూరు వియన్నగారు		నంబూరు
,, క్రిష్ణమనేని క్రిష్టయ్యగారు	ల్యాండ్ హోల్డరు	[illegible]
,, కోట నాగభూషణముగారు		[illegible]
,, కొండెపు సుబ్బారావుగారు	వర్తకులు	[illegible]
,, దాచేపల్లి సుబ్బరాయుడుగారు	,,	[illegible]

నాటక గ్రంథమాల.

సంవత్సరమునకు నాలుగు నాటకములు ప్రచురింతుము. ప్రతినాటకము పురాణయుక్తమైన కథలనే వ్రాసి ప్రచురింతుము. మొదటి గ్రంథము "పురూరవ" ప్రకటింపబడినది సిద్ధముగనున్నది. సాధారణ చందాదారులు రు 3 లు, సహాయులు రు 5 లు, పోషకులు రు 10 లు రాజపోషకులు రు 25 లు మొదలు పైనిచ్చువారి [illegible]సారము. ఎప్పటి గ్రంథ మప్పుడు వి.పీ. గా పంపి సొమ్ము వసూలు చేసకొందుము. ప్రతినాటకము చక్కని పద్యగద్య పాటలతో ముద్రింపబడును. రాబోవు నాటకములు.

సీతాకళ్యాణము (క్రొత్తరంగములు చేర్పబడినవి.)

వీరభద్ర విజయము.

శ్రీ

చ. శ్రీగణు డార్యసేవితుఁడు! । సింధుగభీరుఁడు! బూరుషోత్తముం
డాగమవందితుండ భవుడంబిక హృత్కమలాబ్జ మిత్రుడున్
వేగ మభక్తవర్యుల కనేక వరంబులొసగు నీశుఁడు
ద్యోగుఁడనంతుఁడాద్యుఁడిల । వేయువిధంబులఁ బ్రోచు బ్రహ్మయున్

మ. శ్రీమత్ప్రాభవ విశ్వకర్మముఖ రా । జీవోద్భవున్ బుణ్యునిన్
క్షేమంబొప్పగ శైలజాతి విభుఁడక్షీణప్రభావాన్వితుండై
నేమంబున్ వహించి భూతలమునన్ । దే నెప్పు డైశ్వర్యమున్
ప్రేమస్ఫూర్తి నొసంగు హర్షమిగురన్ । బెంపార బ్రహ్మయ్యకున్.

వ. శ్రీమద్విశ్వకర్మ ముఖసంజాతుండును, కృతినాయకవంశ మూల పురుషుండును సుపర్ణసగోత్రోద్భవుండును గుండారు వంశకయా పారావార రాకాసుధాకరుండును నగు శ్రీబుచ్చయాచార్యుల వంశావతారం బెట్టిదనిన॥

ఉ. సూరివరాగ్రగణ్యుఁడిల! । సుందరరూపుఁడ మేయధైర్యుఁడున్!
భూరిబలాఢ్యుడున్! మహిత । పుణ్యచరిత్రుఁడు! జూడ వార్ధిగం
భీరుఁడు! సర్వశాస్త్ర సుధి । వేత్తుఁడు! ధర్మవిచారశీయుఁడున్!
కూరిమిమీర సజ్జనులకు । కోరినకోర్కెలొసంగునాతఁడున్.

గీ. అట్టి బుచ్చయాచారి । సహర్షలీల
నగ్నిసాక్షిగ నా సుభ । ద్రమను వేడ్క
బెండ్లియాడెను మది । గడు బేర్మితోడ
శంకరుండుమఁ జేపట్టు । సరణి ధరణి॥

ఉ. శంకరుబూజసల్ప మది । శంకయొకింతయు లేకబూని హృ
త్పంకజమందు మాపతిని । భక్తిదలిర్పగనిల్పి దంపతుల్
జంకక నా శశాంకధరు! । సత్కృపరంజిల నేకరీతి నే
యుంకిలిలేక చేసిరటు । లన్నవిధిం జారనీకఁ జిత్తమున్॥

సీ. బుచ్చమాంబ సుపుత్రుఁడను లిచ్చఁదీర
నోమినఁబునవా[illegible] వ్రతములు నోర్చ్యఫలముఁ
కాంచెనాయన సద్గుణాభరితుఁడగుచు
బుత్రుఁడొక్కఁడు సాంబయ్య పుట్టి పెరిగె॥

వ. అతండు

సీ. వేదవేదాంతకో విదుండతి నిపుణాత
షట్ఛాస్త్రములనెల్ల జదివినాఁడు
సంస్కృతాంధ్ర గ్రంథ సమితిని గ్రహియించి
పండితుండనుచేర బరగినాఁడు
దానమందపర దాత [illegible]
వేదోక్త[illegible] నిల్పినాఁడు
సత్యవ్రతుండని సంతసించగ జనుల్
మాన్య[illegible] గనినాఁడు

గీ. ఇట్టి సద్గుణాఢ్యుఁడు నిరుపెనంగి
వర్తనము[illegible] శ్రీ నాగమాంబ
బరిణయంబాడి సంతోష భరితుఁడగుచు
సుతునిఁగనె పిచ్చమాంబను [illegible]॥

వ. అమ్మహాత్మునకు

ఉ. పెద్దలమంచి భక్తి నిరు వేదములందు దృఢబుద్ధి గల్
సత్యములిచ్చి బెన్నడపి ధాతయునాదగు సృష్టియందు మేల్
ముద్దులుగుల్కు వాఁడితికి ముఖ్యుఁడటంచని వన్నెకెక్క నే
యద్దిర! యంద భూజనము లందరు సంతసమందుచుండఁగన్॥

కం. క్రొంకారు మెఱుఁగురీతిన్
శోకపుసుగుణములచేత శోభిలుదానిన్
జక్కని చుక్కన నొప్పెడి
అక్కాంబను బెండ్లియాడె సతిహర్షమునన్॥

గీ. కనియె నొక్కకుమారు సద్గుణుని ఘనుని
దేవతాపతి యింద్రాణి దీప్తమైన
కొమరుని జయంతుఁ గనినట్లు కోర్కెఁదీర
వీరరాఘవాఖ్యుఁ గలిత వివేకపరుని॥

వ. ఆ వీరరాఘవాఖ్యుండు

సీ. సకలసద్గుణశీల కాంతస్థానంబు కలవాఁడు
దానధర్మములయందుఁ దగినవాఁడు
సర్వశాస్త్రములను చెప్పనొప్పినవాఁడు
దేవతార్చన చేసి మెచ్చినాఁడు
వేదవేదాంత సద్విద్య నేర్చినవాఁడు
జ్యోతిషశాస్త్రంబు జూచినాఁడు
వారక ఋగ్వేదము గోరుఁ గాంచినవాఁడు
నానాశేఖరవిద్య ప్రబలినాఁడు

గీ. సుగుణములచేత ! జగన సుగుణమేటి !
వీరరాఘవార్యవరుఁడు సాటి లేడు ధాత్రి
కొరత లేనట్టి కీర్తిచే గుమరునాతఁ
డద్భుతంబుగఁ జేసె ఘనపాటి నాటిమేటి॥

వ. అతఁడు

చ. గుణము సుశీలమున్! శుచియు! గూరిమి! దానము! ధర్మమున్ సదా
వినయ వివేకముల్ ! గలిగి • చేకొనె నా గనిష్ఠదాని నె
మ్మనమున లక్ష్మమాంబయను • మానినిఁ గన్గొని వీరరాఘవా
ఖ్యను పమలీలహర్షమున • నాయమ బెండిలియాడె సత్వర॥

గీ. అమ్మహాసాధ్వియందున • నమలగుణుని
బంచశరుమించఁజాలిన • బరమపుణ్యు
నొక్కబాలుని వారలి • య్యుర్వియందు
బ్రహ్మయాఖ్యునిగని కీర్తిఁ • బడసిరార !

గీ. అతఁడు సద్గుణఖనియన • నలరెనించి
సర్వధర్మంబులం సరస • త వహించి
దైవభక్తిపరుండయి • ధరణి మించి
పేరు గాంచెను సకల వి • వేకమొంది॥

క. కలవారింటను జగతిన్
బలువిధముల జనులు పొగడఁ • బ్రబలుచునుండన్
గలుముల సతియై వెలసిన
లలనామణిఁ బెండ్లియాడె • లక్ష్మీకాంతా॥

వ. అతఁడు

గీ. వేదవేదాంతశాస్త్ర వి • వేకములను
సర్వకాలం బతఁడు [illegible] • సరసుఁడై
కొనియు, ధర్మశాస్త్రంబులఁ • [illegible]
నాలకించుచు సతతము • బ్రాహ్మణులను॥

సీ. వినుచు సమస్తశాస్త్రములు • [illegible]
వినిన తెలుంగువిరాదక వి • వేకము [illegible]
మ్మనమునఁ జంద్రశేఖరు వసుందమున • [illegible]
ఘనుఁడగు బ్రహ్మణాభ్యుదయ • [illegible]

మత్తకోకిల

శాంతచిత్తుఁడు! దానకర్ణుఁడు! • చంద్రశేఖరు భక్తుఁడు
స్వాంతమందున నిల్పిపూజల • సల్పుచుండును వేళ్ళ [illegible]
శ్రౌతస్మార్త నీతిశాస్త్ర వి • శారదుండయి నిత్యమా
వంతయైన నసత్యమాడని • యట్టిసద్వ్రత శీలుఁడున్॥

ఆ. జగతియందుఁ జూడ నితని • సాటికెక్కినవారి
జూచియుండలేము • జూడబోము
నిట్టి సుగుణఖనిని • నింపుతో జంద్రశే
ఖరుఁడు! ప్రోచుగాత • కరుణచేత॥

శ్రీ. శ్రీ. శ్రీ.

ఆశయము.

(మారుతి మైరావణ సంగ్రామము.)

[illegible]రా !

యుష్మద్విరచిత, శ్రేష్ఠమైన, రూపకమును తిలకించితిమి. మాయా శయము [illegible] చేసితిమి.

రూపక వస్తువు వాల్మీకి రామాయణ ప్రసిద్ధము కాదు, కాని [illegible] చరిత్ర [illegible] మూలమున నాంధ్రభాషకు [illegible] తమైయునది.

'[illegible], [illegible], [illegible],' అనెడి త్రిక నిర్వచనాను కూలముగ నిందు వీరరసము ప్రధానముగ సంతరింప బడినది. దానికి [illegible] వెలయు చున్నది. అదరు గుండెయు, పిరికి కండయు [illegible] — ధీరములై వెలయునట్లు — [illegible] — దిద్ది [illegible] వెలయు నాటకములు మన కత్యావశ్యకములై యున్నవి. [illegible] పోషణ సంస్కృత సారస్య స్ఫూర్తమున భట్టనారాయణుని [illegible] సులకె చెల్లినది. ఇందలి శైలి దీర్ఘ సాంస్కృతిక సమాస ఘటితో కాక — తేట తెలుగు మాటల తో గ్రథితమై, మృదులమై, హృదయంగమముగానున్నది. నాట్య నాటక లక్షణ సమన్వయ మొనర్చి, రూపక విరచనమును సాగించిన నయ్యది సహృదయ హృదయములకు [illegible] మా తలంపు.

మీ రూపకము లలితమై, పామరులకు [illegible] తెనుపార్చు చున్నదనట — పొగడ్త [illegible], [illegible] చుటకాదు — [illegible], యెంతయు సత్యము.

తాము ఇట్టి [illegible] రూపక విరచనముచే నాంధ్రవాణీ సంసేవన మొనర్తురని విశ్వసించుచున్నాము.

రక్తాక్షి
మార్గశీర్ష శు.
ప్రతిపత్తు.
అమృతలూరు.

వినీతుడు,
విద్వాన్,
నా. వేంకటేశ్వరశాస్త్రి.

పీఠిక.

సోదరులారా!

అస్మత్ స్వీరచిత మానవతి హైదరాబాదు సంగ్రామమునుగూడ ప్రకటించితిని. ఈతని చరిత్ర మొదటనె గాన్పించకున్న గాని 'పాతాళలంకె గలదనియు దానిమీదిక హైదరాబాదనియు నిక్కము తానిశాకు స్నేహితుడనియు" మనవారాడుకొను పలుకులే ప్రమాణ్యములు యుందులకు నిదర్శన మొక చిన్నిపాత్రము పచారయాత్రము గాన్పించుచున్నది. గానిమఱియొక్కడు గాన్పించదు. ఇట్లయ్యు నీ కథ శ్రీ రామునకు సంబంధించిన దగుటచే "రామునకు హాస్యముమా స్వప్నదే యెట్టివారికిన్"యను వచనానుసారి మనుసరించితిని. పండితాగ్రేసరు లిందలి దోషముల మన్నింప ప్రార్థించుచున్నాడను.

ప్రదర్శకులారా! ప్రదర్శన కిందే లోపములు గాంచిన తెల్ప వేడెద ద్వితీయముద్రణమున సవరించుకొనెద.

ఈ నాటకము ప్రదర్శించునపుడన్యపరిచితములం జేర్పకయు నిందలిభాగముల వీడకయు ఖేలన మొనర్పవలయును.

ప్రదర్శనమునకు మాచే లిఖితరూపకముఁ బొంది ప్రదర్శింపవలెను. గాకున్న మా యాక్టుకు మీరినవారై దానాకుం బాత్రులగుదురు.

వేజండ్ల,
1—12—24

ఇట్లు,
గూడూరు కోటీశ్వరరావు,
గ్రంథకర్త.

శుద్ధగంధకమైనము.

ఇదిఅష్టకుష్ఠములు చేసిగంధకము చేతయారుచేయబడినది. ఎట్టికఠినమైనసవాళ్ళ [illegible] సల్లంగను వచ్చులు [illegible]సవా, [illegible]సవా, అకుసవా, అంటుసవా కాయసవా [illegible]సవా, [illegible]సవా, [illegible] నాసికసవా మొదలగునన్నిటిని ఖండించిశరీరపు మెప్పటి [illegible] చేయును. [illegible] ఘనరాజము లేదని యనేకులచే పేరు గాంచినది. [illegible] డబ్బా 3-0-0

ఒక్క రూపాయతో శిరోవ్యాధులకుపరాభవము

రత్నమాలతి

ఈరత్నమాలతి భారతీయులు [illegible] కాలికట్ కొబ్బరినూనెతో తయారుచేసిన [illegible] ముమంచినామము. [illegible] నుశిరోవ్యాధులమాన్పును మేటియనిపొగడ్త కెక్కిన [illegible], వెంట్రుకలను కోమలముగ పెంచును యెర్రని వెంట్రుకలను నలుపుచేయును. [illegible] వెంట్రుకలు [illegible]. ఉష్ణాధిక్యతనుమాన్పి శిరమును [illegible] సీతోష్ణముగనుంచి మెదడుకు బలముకలుగజేయును. [illegible], [illegible], [illegible], [illegible], [illegible], అక్షులనొప్పి, [illegible], మానుపోటు, మాన్పి కంఠ్లరు చల్లదనమిచ్చును. వెంట్రుకలకు [illegible] బలమిచ్చును. వేడిచేసినకొంచెమెత్తి [illegible]మర్దన చేసిన వేడితగ్గి నేత్రములు [illegible]. శరీరమునకు రాచిన దురద, గజ్జి, తీట, [illegible] వగైరాచేసిన [illegible], [illegible], వాపులు, తీపులుమానును. [illegible] ఈనూనెనువాడిన [illegible] అక్కలవలె వెంట్రుకలు బాగుగ పెరుగును. దీనినుపయోగించెడివారికేగాక ఇరుగుపొరుగువారికి సైతము ఆనందమును ఆరోగ్యమును కలుగజేయును. స్త్రీలకు [illegible] శ్రీ [illegible]! [illegible] నెలగొని మెదడును చెరుచుకొని శిరోవ్యాధులకుపాలుగాకుడు! [illegible] బంగారమని నమ్మి మోసపోకుడు! ఒక్కసారి మానూనెను వాడుడు. సీసా రు 1

శుక్లసంజీవి

ఈ [illegible] ఔషధము. బలమునిచ్చి ధాతుపుష్టిని వీర్యవృద్ధిని కల్గించి జీర్ణకోశమును బాగుపరచి కాళ్లదీతి నడుములాగుట నిస్సత్తువ నిద్రాస్ఖలనములను ఖండించి ప్రపంచసౌఖ్యమునందింపగల్గించును. ఎంతతీవ్రమైన (మేహ) [illegible] మాన్పును మనస్సునకానందమిచ్చును. డబ్బా వెల రు1-0-0

అయ్యా

ఇంకను మావద్ద వంటౌషధములు భస్మగుళికౌషధములు, భస్మములు, చూర్ణములు తైలములు. లేహ్యములు, ఘృతములు, శ్రేష్ఠమైనవి సరసమైనధరలకు దొరకును.

దొరకుచోటు:— జి. కోటేశ్వర్ అండ్ కో జి. టి. ఆర్. వేజండ్ల, గుంటూరు జిల్లా

ఈనాటకమునందలి ముఖ్యపాత్రలు.

పురుషులు.		అంకములు.
రాముఁడు		1, 5
లక్ష్మణుఁడు		1, 5
ఆంజనేయుఁడు		1, 2, 3, 4, 5
అంగదుఁడు		1, 2, 5,
సుగ్రీవుఁడు		1, 2, 5,
సుషేణుఁడు		1, 2, 5,
జాంబవంతుఁడు		1, 2 5,
విభీషణుఁడు		1, 2, 5,
రావణాసురుఁడు		1,
మైరావణుఁడు	పాతాళలంకేశ్వరుఁడు	1, 2, 3, 4, 5,
మేఘనాధుఁడు—భైరవముఖుఁడు	మైరావణుని మంత్రులు	2
ఘటికుఁడు—సుచర్మిదుఁడు		
మత్స్యవల్లభుడు	లంక భటుఁడు	3, 5
సురాంతకుఁడు	యుక్కురల వెల్పువాఁడు	3

స్త్రీలు

సరమ	విభీషణుని భార్య	1
తులంగి	మైరావణుని భార్య	1, 4
దోర్దండి	మైరావణుని సోదరి	3, 5,
కాళి	పాతాళలంకేశ్వరి	3, 4, 4,

నాంది

చ॥ ఇనకులవంశసంజనితుఁ డింపుదలిర్పగ వానియాగర
క్షణమొనరించి, శంకరుని కార్ముకమున్వెసద్రుంచి, విష్టపం
బనవరతమ్ముబేర్కొనగ నయ్యచలాత్మజఁ సీతఁ బెండ్లియా
డు రఘురామచంద్రుఁడిల కీవిగబ్రోచుత నెల్లవారలన్.



శ్రీ

మారుతి మైరావణ సంగ్రామము.



పూర్వరంగము.



[ప్రవేశము: రామ, లక్ష్మణ, హనుమదంగద, జాంబవంత, విభీషణాదులు]

రాము—ప్లవంగేశ్వరులారా! రణారంభమునుండి నేఁటివఱకహర్నిశలు నిద్రాహారంబులు లేకుండుటచే తనువు మిగుల డస్సి సుఖముఁ గోరుచున్నయది. నేనింక విశ్రాంతిగనుండినఁగాని నిశ్చలస్వాంతుఁడఁగాను.

ఉ॥ నిద్రాహారముల్ సరిగ ♦ నీరము సౌఖ్యములన్ని మాని యా
గద్దరి రావణాసురుని ♦ ఖండనఁజేయఁగఁ నెంచి యుద్ధమున్
బెద్దగఁ జేయనిట్లుయిటిఁ ♦ బెక్కువిధంబులఁ జిత్తవిభ్రమం
బద్దిర! సంభవించినది ♦ బాహుబలంబది యెట్టులేగెనో?

సౌమిత్రికిన్నైతమునావలె కళలుమారి కాంతివిహీనమై వెల్వెలఁ బారుచు నిస్సారముగ గన్పట్టుచున్నవాఁడు. చూడుము? మేమింక విశ్రాంతి గైకొనకున్న చిత్తచాంచల్యమునమీఁదనే కార్యంబాచరించుటకును శక్తిలేనివారమగుదుము.

లక్ష్మ—అగ్రజా! మీయాజ్ఞకు మీరుదురా? తమ యాభిప్రాయముం దెలుపవేఁడెదను.

రాము—తమ్ముఁడా! లక్ష్మణా!

ఉ॥ హాయిగ నిద్రఁబొమ్మనుచు ♦ నక్షులు మూతపడందొడంగెఁ జు
మ్మీ యెడ దేవవైరి యెట ♦ కేగెనో? బోరొనరింపలేక వే

బోయెను గాలికొద్ది మరి ♦ పోయిన మార్గముఁ వెల్వఁదింతకున్
బోయినవాఁడు రాక మును ♦ పోవలెనిద్దుర కొంతమట్టుకున్.

హనుమదాది వానరులారా! రావణుఁడు రణమునుండి పలాయితుండయ్యె. వాఁడు మరల నాహవంబున కోహటించునంతలో నొక్కయామము నిదురించెదము. మీరు తగురీతి జాగరూకులై కాచియుండుడు. ఆరక్కసి రేడిట్టితరి సంగరరంగంబున కేతెంచిన మన కష్టమంతయు వృథయగును. మేమింక శయనింతుము. తగు జాగరూకతతోఁ బ్రవర్తించుఁడు.

వాన—చిత్తము.

లక్ష్మ—తరుచరేంద్రులారా!

చ॥ అలసటఁజెంది దాశరథి ♦ యాడినమాటల నెల్లవింటిరే?
బలుమరు వేరుపల్కులను ♦ బల్కక, శ్రీరఘురామమూర్తినిన్
బలువిధమైన రక్షణల ♦ భద్రముగాఁ గనుమూయకుండ, ని
ప్పుడు డగురీతినుండినఁ బ్ర ♦ మోదము సౌఖ్యము గల్గునేకమై.

ఇంక జాగరూకులై మెలంగుఁడు. రావణుఁడు మాయకాఁడు సుమా?

జాంబ—అయ్యా! సౌమిత్రీ! మీరును రఘువీరునిఁగూడి విశ్రాంతిఁ బొందుఁడు. భద్రముగనుందుము. మీయాజ్ఞమీరుదుమా?

లక్ష్మ—మంచిది.

రాము—తమ్ముఁడా! ఇంక పోవుదమురమ్ము. చాల జాగైనది.

లక్ష్మ—చిత్తము. (రామలక్ష్మణులు నిష్క్రమింతురు)

అంగ—వనౌకసులారా! రామసౌమిత్రులఁ గాచియుండవలెనుగదా? ఎట్లుగా జరించెదరో యేమిఁజేసెదరో? అందఱును భద్రముగ నుండవలెను. మాయలమారి రావణునిచే రామసౌమిత్రుల కెద్దియేని హానిసంభవించినమీద మనగతి నుడువంబనిలేదు. ఇప్పటికే కైకమ్మదయచే నింతజరిగినదిగదా? (కైక నుద్దేసించి) ఆహా! కైకమ్మా! ఎంత చల్లనితల్లివమ్మా? నీమూలమున గదా యిందరికిన్ని యగచాట్లు సంభవించినవి? అమ్మా

వెయ్యేండ్లు చల్లగ నీవేమనియుండుము. తరుచరేంద్రులారా! ఈ లోకమున యాడువాండ్ర సాహసకృత్యంబులఁ గాంచ కడుంగడు వింతగదా? యిందులకు మన కైకమ్మయే సాదృశము. ఔరా! ఒక్కొక్కయాఁడుది పట్టుబట్టిన ప్రాణములు దీయును. వంశనాశనమొనరించును. బిడ్డలజంపును. మగని మడియింపఁజేయును. అట్టి యాడువాండ్రఁ గఱకుఁగత్తిచే నఱికినను పాపమనరాదు. హత్యయనలేదు. కరుణఁజూపరాదు.

చ॥ కులమును గోత్రమున్ననక ♦ కూళతనంబు లొనర్చుచుందు రి
ర్ష్యల నపకీర్తికిన్ వెఱవ ♦ రిష్టముగాఁ జరియింత్రుఁ దంత్రముల్
బలుకుదురానృతంబు గన ♦ బావురుమంచని యేడ్తురెన్నియో
సిలుగులుగూడబెట్టెదరు ♦ స్త్రీలనునమ్ములకెట్టు? లక్ష్మణా!

ఆర్యులారా! వింటిరిగదా స్త్రీల చిత్రచారిత్రము? ఆడుజాతి యెంతకైన సాహసించజాలును. ఔరా సాహసము? ఇట్టి క్రూరులగు స్త్రీజాతినేల నా కమలాసనుండు సృష్టించెను? ఆతనికి ముదిమిచే మతిఁజెడెనే యిట్లొనర్చె:—

జాంబ—అంగదా! యేమి యీ దీర్ఘోపన్యాసము? ముందుకార్యము మరచితివా?

అంగ—అన్నన్నా! మరచితిని. రామసౌమిత్రులకడకేగవలెనుఁగదా! యింక జాగొనరించక పోవుదమురండు.

(నిష్క్రమింతురు)

యవనిక జారును.





మారుతి మైరావణ సంగ్రామము

ప్రథమాంకము.

[ప్రథమరంగము-రావణాసురుని యాస్థానము.]



ప్రవేశము: రావణాసురుఁడు. [విషాదమున]

ఆహా! యెట్టి చెట్టపాటు సంభవించినది? నాపేరు విన్నంత సురాసుర గరుడగంధర్వాదులెల్లరు నీ రావణుఁడు చండశాసనుండని గడగడ వడఁకుచు నేమూలనో యొదిగి తలలు దాచుకొనుచుండిరే? కట్టా! పుత్రమిత్రాదులనెల్లర రణభూమి కర్పించితిని. మంత్రిసముదాయమునెల్ల మడియింపఁజేసితిని. రథగజతురగాది వాహనంబుల నాహవంబున నాశమొందించితిని. తుదకీ లంకాపట్టణంబునందే కానైతిని. అన్నన్నా! ఎట్టి సంగరస్థలమందును పగతునకు వెన్నీయక వీరవిక్రమము చూపి విజయలక్ష్మీలాలితుండనై జయమందిన నాకు నీ రామునిచే నేడపజయంబుగల్గి నేమియుందోపక చలనచిత్తుండనై విషాదమందుచుంటిని. యీరాముని బారినుండి దప్పించుకొని యెట్టెట్టో యింతవరకు జీవముల నిల్పుకొంటిని. ఇందరరణమందు మరణమొందించిన శూరుఁడు నన్నుమాత్ర మెట్లువిడును? నిక్కముగ నేనుఁగూడ వానిచే వధ్యుఁడనే యగుదును. హా! విధీ! అయ్యో! ఏమియుందోపక నా మానసము తామరాకులోని జలంబుమాడ్కి తల్లడ

మందుచున్నయది. హా! నన్ను రక్షించువారెవ్వరింక? నే నెందేగి ప్రాణము లుద్ధరించుకొందును? హా! శంకరా! భక్తవశంకరా!

ఉ॥ సంగరరంగమందు సుత ♦ సంచయమున్ దగు మంత్రివర్గమున్
భంగముఁజేసికొన్న గడు ♦ బాలసుఁడ న్మఁదిబుద్ధిలేక ను
ప్పొంగుచు సీతఁదెచ్చితిని ♦ పుట్టెఁగదా! మితిలేని కష్టముల్
యంగభవారి! యిట్లగున ♦ టంచును స్వప్నమునందలంచితె?

గీ॥ సీతచే నిట్టికష్టముల్ ♦ చేకురెమరి
లేకయున్న నిక డగండ్లు ♦ రాకపోను?
దిక్కులేక మైరావణ ♦ దిగులుబొంది
యున్న, నన్నేగి రక్షింపు ♦ మన్న! యన్న.

మైరావణా! ఆపత్సమయమున నిన్నలంచ నాకష్టము గ్రుడ్ట్రింపకుండుట నీయట్టి ధీరునకుఁ దగునా? మిత్రమా! రమ్ము రమ్ము.

[కనులు మూసికొనును.]

[ప్రవేశము: మైరావణుఁడు.]

[స్వ] లోకభీకరుండగు రావణుండెద్దియో దీర్ఘాలోచనఁజేయుచున్నవాఁడు. ఈతని ముఖవైఖరిఁజూడ కళలుమారి విషాదమును సూచించుచున్నయది. కారణ మేమైయుండనోపు? [ప్ర] మిత్రమా! దశకంఠా!

రావ—మిత్రమా! వచ్చితివా?

మైరా—పౌలస్త్యా! వచ్చితిని. నన్నుదలంచిన కారణమేమి?

ఉ॥ రాముని నాజిలోఁగెలిసి ♦ రావణ! సర్వముఁ గోలుపోతి నా
హా! మనినాఁడ నేనొకఁడ ♦ నాహవమందున బారిమిత్రమా!
భీమబలుండవౌట మతి ♦ బెక్కగుమాయలు మంత్రమర్మముల్
నీమది బెక్కులుండెనని ♦ నిన్నెద ధ్యానముఁజేసితిన్ సఖా!
మిత్రమా! మైరావణ!

ఉ॥ కావగనీవుదక్క మఱెఁ ♦ గాచెడివారలు లేరుజూడ మై
రావణ! నమ్మితిప్పు నిను ♦ రక్షణజేయుము రామునాజిలోఁ

జావఁగఁ జేయుమంచు, మది ♦ సన్నుతిఁ జేసెదనయ్య సత్వరం
గావుము, జాగు సేయఁగదు ♦ కష్టము సంఘటిలుంగదా ? సఖా !

దీనావనా ! యీ రావణుని ప్రాణ సంరక్షణమొనర్చి నరాధములగు రామలక్ష్మణులఁ ద్రుంచి నాకుఁ బ్రాణదానమొసగుము. లేకున్న నారాముని శరధారకు నేఁడే హతుండనగుదును. మిత్రమా! శరణాగత బిరుదాంకితుండవుగదా ? శరణంటిని నన్నుఁ గాచిరక్షించుమా ! ఆపద్బాంధవా ! [పదములపైఁ బడును]

మైరా—[లేవనెత్తి] దశకంఠా ! స్త్రీలరీతిఁ జేలతినముఁ జూపి జాలి వాక్యములాడెదవేల ? చాలు చాలు. రక్కసికులమున కిప కీర్తిఁ దెచ్చితివే ? భండనప్రచండ కిరణమార్తాండులైన దండి పండితుండవై జెలంగి భుజబల పరాటోపంబుగల యరివీరుల ననేకులఁ బట్టి ఖండతుండెములుగ ఖండించిన చండశాసనుఁడవే ? యిదిఁగాక నీమేన నెందు దిలకించినను నదరుగుండెయు పిరికికండయు లేక గండరగండరుడవని యీ భూమండలఁబున ప్రచండనామము ధరించి విజయలక్ష్మీవిలాసితుండవై యలరారుచుంటివే ? నేడీ నరాధమునిచే నింత భీతిగల్గినదని యుగ్గడించుట మిగుల హాస్యాస్పదముగనున్నయది. అయినను భయములేదు. మిగిలినదానికి వగలఁబొగలకుము. దశకంఠా!

ఉ॥ భీతినివీడుమన్న రణ ♦ భీముడ నేనుగదన్న ధాత్రిలో
నీతినివీడకన్న యిది ♦ నిక్కము నెమ్మది నమ్ముమన్న నా
పాతకులన్న దమ్ములను ♦ బట్టి హరింతుగదన్న నాదు ప్ర
ఖ్యాతిని విందువన్న యిది ♦ కష్టమటంచని యెన్నకన్నరో !

ఇదియే నీ కభయమొసంగుచుంటినివినుము. [చేయిబట్టుకొని] ఎల్లి సూర్యోదయముఁ గాకమున్నె యీ రామలక్ష్మణుల నాపాతాళలంకయందుగల కాళికాదేవికి బలియొసంగెద. యిది నిక్కము. ఇంక నీమనంబున చింతలుడుగుము. అట్లుగాకున్న నే పాతాళలంకేశ్వరుండ గాను. నా చెదము లెరుంగవా ? భీతిల్లకుము. [వెన్నుఁజరచును]

రావ— దైత్యనాయకా! యుక్తిశక్తి నీచేఁ జిక్కితిని. నిక్కముగ నన్నెట్లు బ్రోచెదవో? నీవే నన్నుద్ధరించువాడవు.

[బ్రతిమాలును.]

మైరా— రావణా! ఏల నీకీ వెఱగు? యరివీరులఁ బరిమార్చి నీకు సంతసం బొనగూర్చునట్టినే నమ్మవా? దిగులొందకుము. ముందు కార్యము నుపక్రమించ నే నిదె పోయెద. ధైర్యమున నుండుము.

రావ— నన్నేమి జేసినను సరియే. నిన్నే నమ్మినాడను.

మైరా— మంచిది ఇదె వెళ్లెద. [గగనమున కెగసిపోవును]

రావ— హా! దైవమా! నాగతియేమి? [మూర్ఛిల్లును.]

[యవనిక జారును.]

ద్వితీయరంగము— లంకలో నొక భాగము.

[ప్రవేశము: విభీషణ, సుగ్రీవ, ఆంజనేయ, అంగదాదులు.]

విభీ— మిత్రులారా! రావణుఁడు సంగ్రామరంగమునుండి పలాయితుండై మరల రాఁడయ్యె. కారణ మేమైయుండునో? అతఁడేదియో కుతంత్రముఁబన్నుచుండెనని తలంచెద. మీరును యోచించుఁడు?

సుగ్రీ— ఔను నాకును నట్లనే దోచుచున్నయది.

అంగ— తాతా! జాంబవంతా! అతఁడేదియో కుట్రఁబన్నుచున్నాఁడని దలంచుచుంటిని. ఏల మీకీ వెఱగు? ఆవశ్యకమగుచుండు రణరంగమున భీతిఁజెంది పలాయితుఁడై యేమూలనో దాఁగియుండును కాని అతఁడేమియు మోసకృత్యముఁ జేయఁదలంచుచున్నట్లు నాకుఁ దోచదు.

ఆంజ— వనౌకసులారా! ఇది విచారణీయాంశమే. ఏలనన? రాక్షసులు మాయలమారులు. కపటవేషధారులు. గాన యాతనిం గూర్చి విచారించవలసియుండును.

జాంబ—ఔనుగాని అతని మర్మమెఱుంగుటెట్లు? అతనిభావము గుర్తించుటెటు? యోచించుఁడు?

అంజ—తాతా! నీకింత యాలోచనయేల? అతని వైరియగు విభీషణుఁడు లేఁడా? అతఁడీకార్యమొనర్చ లేఁడా? ఇప్పుడాతని నే రావణావమాస్య మెఱుంగఁ జనుపవలయు. ఇక్కార్య మాతనివలననే జక్కఁబడవలయును. కాని యిది పెరలకసాధ్యము.

జాంబ—ఔనౌను!

అంగ—విభీషణా! వింటివే భావికాల కార్యాలోచనము? ఇందులకు సాహసించి నీ యగ్రజుని వృత్తాంతం బెఱింగి తీవ్రముగ రమ్ము.

జాంబ—నాయనా! విభీషణా! నీకుఁ జెప్ప నే నెంతవాఁడను? ఐనను మూర్ఖబుద్ధిచే నీయగ్రజుఁడు పుత్రమిత్రామాత్యుల గోల్పోయియుండె. మరియు నాతఁడు సైతము రణమునఁ బరాజయుండయ్యె. కాని మరల సంగరరంగమునకు రాఁడయ్యె. కారణమూహింపఁజాల నైతి. నీకు నేనేమిజెప్పుటకును నోరాడకున్నయది. నీయగ్రజుఁడు నీకు దాయయైనను యాతనికి గల్గిన ప్రస్తుతావస్థం దలంచ నీకుమాత్రము విషాదముగనుండదా? ఐనను స్వామికార్య దురంధరుఁడవగుటచే యిట్లు గోరెదను. "నీవు సత్వరంబజని రావణుని సంగతి నెల్ల గ్రహించిరమ్ము" పైనికాలోచింతముగ కార్యమునకు గర్తవ్య మాలోచింతము. పోయిరమ్ము. జాగొనరింపకుము.

విభీ— తాతగారూ! ఇందులకు నన్నే నియమించితిరా?

జాంబ—నీకుదక్క నితరుల కీకార్యంబు సాధ్యంబుకాఁజాలదు. కాన యిందులకు నీవే నాయకుఁడవు. జాగుసేయక పోయిరమ్ము.

విభీ— చిత్తము. తాతగారు! శలవు.

జాంబ—మంచిది. పోయిరమ్ము.

విభీ— [నిష్క్రమించును.]

జాంబ—మారుతీ! అంగదా! రావణానుజుని రాకకై వేచి మన విడిది యందుంటమేలు. రండు పోవుదము.

వానరులు—నీ శ్రమ. [అందరు నిష్క్రమింతురు.]

[యవనిక జారును.]

ద్వితీయరంగము—[illegible]

[ప్రవేశము: విభీషణుఁడు, సరమ. ఆసీనులై]

సర—నాథా! ఏమి యాలోచించుచున్నారు? [illegible]

[illegible]

విభీ—[illegible] యున్నావా?

[illegible]

విభీ—[illegible] శ్రీరామ [illegible]

[illegible] ? [illegible] !

సర—[illegible]

"[illegible]

[illegible]

[illegible]

[illegible]

విభీ—[స్వ] ఓహో! [illegible] ప్ర

ములు కాంచి పెరలకాసపడి మొరపెట్టకొందునా? (ప్ర) దేవీ! నేనిదేపోయెద యుద్ధరంగమునకు [illegible] సాహసించును. అందు నీ [illegible] యున్నట్లు దెల్పితివి నేనిచ్చట మసలక సత్వరంబు [illegible] భద్రముగ నుండునట్లు జేయవలయు. నేనిదేపోయెద.

సర—నాథా! సర్వము శ్రీరామమహిమయే గదా? మీకు మంగళమగుగాక. సుఖముగఁబోయిరండు.

విభీ—ప్రాణేశ్వరీ! సర్వకార్యములకు శ్రీరామనామమే ప్రధానము. దానిని మించిన పావననామ మేమిగలదు? తడయరాదు. పోయెద.

సర—చిత్తము.


విభీ—(నిష్క్రమించును.)

సర—రామా! సద్గుణధామా! నా చారిత్రము శ్లాఘాపాత్రముగదా? ఇట్టి దుష్టుల దురాలోచనలు నిర్మూలనములగునా? సాగవు, సాగవు. నిక్కముగ నిది భావిశ్రేయోదాయకముగానుండునుగదా?

(పైకి చూచుచు నిలుచున్నది.)

[యవనిక జారును.]

తుర్యరంగము—లంకలో నొక భాగము.



[ప్రవేశము: సుగ్రీవ, అంగద, ఆంజనేయ, జాంబవంతులు.]

ఆంజ—తాతా! ఇంకను నేమగునో తెలియదయ్యె, రాముని మేలు ఏమగునో? ఏలను మా ప్రయత్నములో నేకీభవించి యుండిరి యుందురు కదా?

అంగ—మామా! ఆంజనేయుని తోడనే రాముని తెలుపవలెను.

జాంబ—అన్నా! నాయనా! శ్రీరామచంద్రుల ననుసరింపనే లేదా? చిత్తమందు శంకగలదు?

ఆంజ—స్వామీ! ఆతనికీ నా ప్రాణమిచ్చెదను.

[ప్రవేశము: విభీషణుడు] (ఒక వైపున)

జాంబ—విభీషణా! నిత్యానుష్ఠానము సఫలీకృతుండవైతివా? జయమునే పల్కుము.

విభీ—ఎక్కడిది సఫలీకృతము. ఇంకెక్కడిది జయము.

అంగ—విభీషణా! ఇట్లనెదవేమి? మనకుంబరాజయమగునా? ఏమాపత్తి?

విభీ—అంగదా! దశకంఠునకు తన మిత్రుండగు మైరావణుండు సహాయపడుటకు తన యువజయమునుతయు నాతనికిం దెల్పి దీవించియున్నాడట. అట్టి రావణునిం దిలకించి మైరావణుండు దాచ్చి యుల్లాగాంబట్టె సట.

ఉ॥ భానుకులాబ్ధిపూర్ణ విమల ♦ భానుకులేంద్రులు రాములక్ష్మణుల్
మానుగ నెందు దాగముల ♦ మాయుమనః కేసనిగాక వారలన్

ప్రాణముతోడఁ బట్టుకొని ♦ ప్రాభవమొప్పఁగఁ గాళికాంబకున్
బూనికతో బలిన్నిడఁదు ♦ బుద్ధిఁగల కపు మానవమీవికన్.

ఇట్టి ఘోరకృత్యమాచరించుచు దశకంఠుఁడు సికడ ప్రతినయొనర్చి నాఁడట. వాఁడు మిగుల మోసకాఁడు. గాన వాఁడు వచించిన వెల్ల బీరు వోనిక యు చరించును. ఇఁక మనకుఁ గొరువెయ్యది? నాకేదియుఁ దోఁచుటలేదు. తరుప తెగ్గురలేదా! ముందు కార్యమేమి?

జాంబ—విభీషణా! ఏమిసేయుదనోయి? మూఁడుకాళ్ళు ముడిపడినవి. మీకేదిచెప్పినను తోఁచు తలఁ వినాఁడే గాఁక జేయువాఁడు గానుగదా? అన్నా! మారుతీ! మన దగతి నారసి రాము లక్ష్మణులఁ గాపాడినవాయు మాలోచింపుమా తండ్రీ!

[illegible]గ—అహో! కైకమ్మా! ఏలి దుర్గతిల్లినమ్మా? సమాయము గదా! యు దశకన్నియక్కా! దాపరించినది? మారుతీ! ముందు కార్యాలో చనదేమి? నాకేమియుందోఁచుటలేదు.

ఆంజ—ఆర్యులారా! చింతింపకుఁడు. నేనే యుక్తి బన్నెద వినుఁడు. నా వాలమును బెంచి వలయాకారముగ మొదలు నుంచి యెంతదనుక కోటగా నేర్పరచి అందు రఘువీరులను గాపాడుచు జాగరూకుఁడనై యుండెదను. మీ యభిప్రాయమేమి?

జాం—మారుతీ! నీయట్టి యుక్తిపరుఁడు వేరెవ్వరు? అట్లే కానిమ్ము.

ఆంజ—తాతా! ఇట్లు కోట నేర్పరించిన అందు జొచ్చుట కెవ్వరితరము? ఎంత మాయకాఁడైనను మైరావణునకేగాని, వానికిని బ్రహ్మకైన తరంబగునా?

అంగ—వాతజాతా! జాగరించక నీ సామర్థ్యము, పుష్కలము. అయ్యసురాధముఁ డెప్పుడేతెంచి మోసగించనో?

సుగ్రీ—హనుమా! అంగదుఁడు వచించినది నిజమేయగు. వాని నమ్ముటకు వలనుపడదు. స్వామికార్యముఁ దీర్చుము. నీవు కోటఁగట్టుము. అందు రఘువీరులనుంచి మేము నలుదిక్కుల మై మెలంగెదము.

రంగ—చిత్రము. ఇదె నాంచుడు.

[లోన బెన్న ధ్వనికలుగును. యవనిక లేగును.]

పంచమరంగము—మతంగికన్య.

[ప్రవేశము: మైరావణాసుడు, మతంగి.]

మతంగి-నాథా ! ఏటికి మీకీ వెఱపునను ?

సీ. నానాటవినుమంటి ♦ నానాథముమంటి
శ్రీరాములను బట్టి ♦ తెచ్చినపుడు
సి త్య-సులకుబట్టి ♦ నినామిలించ బహింగోట్టి
విజయము గొల్పుము ♦ కొన్నవని
సీతను దనవియంటి ♦ సీతను దనుచుంటి
జేనుము లేదంటి ♦ జెప్పకొ
పరాకు సేపనిదంటి ♦ మంచిగాదదియంటి
కులనాశనమటంచు ♦ గుంటినంటి

గీ. సుపుకుంకుమనిఘమంటి ♦ త్రిభువటంటి
నాకపి నాలించుమంటినన్ ♦ మగనికంటె
తొసలపలదంటి నామాన ♦ బెట్టుకొంటి
కరంచడుచు బెట్టుకొంటినన్ ♦ గాపుమంటి
ప్రాణనాథ ! పిపానముల్ ♦ బట్టుకొంటి

ప్రాణేశ్వరా ! శ్రీరాముడన మానవమాత్రుడనుకొంటివిగా? ఆతండు భూలోకమునగల రాక్షసుల బొలియింప నవతరించిన శ్రీనారాయణుడని తా మెఱుంగరా ? సర్వమెఱిగిన మీకు నే నెన్ని నెంతదాన ? మనోహరా ! మీరీ యకార్యమునుండి వైదొలగి వంశము నిల్పుకొనుడు. ఆతని కపకారమొనరించిన వారెందరో నేటికెవ్వరును మనియున్నవారు గాన్పింపరు. వేయేల ? దశకంఠుని గతి యేమయ్యెను ? సర్వము మీర లెఱింగినదేగదా ? నామాటవిని వినుడు (ప్రతిమాలును).

[illegible] — ! పేరేకీప దా! ఏల యీలీల జాలిగ బేలమాటలాడెదవు ?

[illegible] వారి యాయువెంత ? శ్రీమూర్తి [illegible] యనగాఁ ప్రతాపశాలి [illegible] నువక్రవిక్రమపరాక్రమము బెట్టుఁగవే ? [illegible] దల్లడిల్లఁ జయుఁగలిప [illegible] లదా ? [illegible] యును [illegible] కాము. [illegible] పోయి [illegible] మము పాపమిత్రులఁ [illegible] యమము [illegible] (శ్రీ [illegible])


[illegible] ? [illegible] తుఁ [illegible] ! [illegible] నా [illegible] పుమా నాదా !

[illegible] వచ్చి రావ [illegible] ♦ విప్పునక [illegible] ♦ [illegible] పుత్రమిత్రులా [illegible] ♦ [illegible] ♦ తే మయి [illegible] యిట్లు [illegible] ?

[illegible] యార్య ! నా [illegible] మూర్తి పుట్టు [illegible] విధము [illegible] ? [illegible] యార్య ! [illegible] సేయుదు [illegible] ? [illegible] !

[illegible] మా ! [illegible]

(యవనిక [illegible].)





మారుతి మైరావణ సంగ్రామము.



ద్వితీయాంకము.

ప్రథమరంగము—మైరావణుని యాస్థానము.



[ప్రవేశము: మైరావణుఁడు, మంత్రులు.]

సచివచంద్రులారా! ఏమీ యీ క్షుద్రమర్కటుల సాహసము? పాతాళలోకమునుండి యాకసమున తోఁకవాలముచే కోటను గావించిరా? ఎంతవింత? ఎంతనేర్పు? అరివీరుల కభేద్యమగునట్లు ఈఁగ మాత్రమైన మార్గము లేకుండఁ గట్టడముగావించి యొక ముదుసలి కోతి యాకోటగుమ్మమును కాచియున్నదా? ఎంతవింత? వీరవిక్రమోపేతులును, ధైర్యసాహసులును, మిగుల మాయకాండ్రునగు మిమ్ములనే బలిపియుంటినే యిట్టిధీరుల కలవిగాని కార్యము సామాన్యులకగునని చెప్ప వలనుబడునా? ఆకోటమధ్యభాగమున రామసౌమిత్రుల నునిచి తగుజాగరూకతతోఁ గాచుచుండిరా? ఈకార్యము సాధించ నాలంకయం దెవ్వడును గాన్పింపఁడు. ఇంక నేనే సాహసించెదగాక. ఓరీ! రఘుకులహీనా! నీ ప్రాణములఁ గైకొంటినని నిశ్చయించుకొనుము. (స్వ) ఈ కార్యము సాధించ నేనేవిధముగ జరించవలయును? (కొంచెమాగి) ఆహా! స్ఫురించినది "బాల్యమున విద్యాభ్యాసకాలమున విభీషణుఁడు నాకనుంగు చెలికాఁడై చరించుచుండ నాఁడు వానిరూప మేదుగడియలు నాకొసంగుమని యాతని నడిగి యొడంబరచుకొంటిని" ఇప్పటి కాయొడంబడిక సాయముకాఁగలదు. ఇది యే కార్యానుకూలము. ఇంక జాగొనరింపక వానరులచే నిర్మించిన యాకోటకడకుం జని బూటకములం బల్కి నీటుగ లోపలకుం జని,

వాటమెఱింగి తెచ్చిన రామలక్ష్మణులఁ దెచ్చెదగాక. (ప్ర) మంత్రులారా! మీరింత పిరికిపందలవికలనైనఁ దలంపనైతినిగదా! ఛీ! ఏల యీజన్మ? కాల్పనా? వైరిని వశముఁ జేసికొనఁజాలనివాం డ్రేల? నిక్కసికులమునకెల్ల నపయశంబుఁ దెచ్చితిరే? కోతులారా!

మంత్రు-రాజా! ఏల మమ్ము నిష్ఠురములాడెదవు? ఆకోట దేవిచే నిర్మింపబడినదోగాని చూచుటకు మెత్తగనున్నట్లుండును. తాకిన యుక్కువలె కఠినమై శరీరమునకు మోసము గల్గును. ఆకోట తాకుటచే మాకెల్లరకు అంగవికారము గల్గినది చూడుడు. (చూపుచు) ఈ కార్యమును సాధింప దేవరవారికే సాధ్యమగు గాని మాయట్టి సామాన్యుల కలవిగాదని మేము గ్గడించగలము.

మైరా-ఏమి మీరెల్లరుఁ గాదనియే సమ్మతియా? వ్యర్థులారా!

మంత్రు-దేవా! లౌకిక వ్యవహారము మాయందు నాస్తి మున్ది కాని ము. ముష్కాలిక ఇక్కార్యము మాకలవిగాదు. మైరా దేవరవారి చిత్తము మా భాగ్యము.

మైరా-అమాత్యులారా! ఇక జాగేల? ఇక నే నీక్షణమునఁ జని కార్యసాఫల్యమొనర్చుకొని వచ్చెద. మీరు నా రాకకై వేచి నే నచ్చువరకు లంకను రక్షింపుచుండుఁడు.

మంత్రు-చిత్తము.

మైరా-నిష్క్రమించును. యవనిక జారును.

ద్వితీయరంగము—వాలపుకోట.

[ప్రవేశము: ఆంజనేయుఁడు కోటయందు.]

[ప్రవేశము: జాంబవంతుఁడు.]

జాంబ-నాయనా! ఇప్పటికి రామసౌమిత్రుల రెండు యామములనుండి జాగరూకతతో రక్షించితిమి. మిగిలిన రెండుయామములెట్లు

గడపెదవో ? నేనేమియుఁ జేయఁజాలని వ్యర్థుఁడనని దెల్లమే గదా ?

ఆంజ—తాతా ! భీతిల్లకుము. నే గోటవాకిటను గదఁగొని నిలువ మైరావణుం డు వచ్చునా? రాఁజాలఁడు. విరామమాత్రము కొందఱుకోఁతులు జాగరూకులై రఘువీరులఁ బరికించుచు నుందురు. మఱికొందఱు కో టచుట్టునుఁ దిరుగుచు జాగ్రతగలిగియుందురు.

జాంబ—మంచిది. అట్లనే యొనర్చెదము. (లోనకుఁబోవును.)

[ప్రవేశము: అంగదుఁడు.]

ఆంగ—వాతజాతా !

గీ. యామములు రెండుగడచె న ♦ య్యా ! మహాత్మ !
కనుఁగవలనిద్రగవ్వెను ♦ కాలమిదియె
జాగ్రతగమిగిలిన రెండు ♦ ఝాములింక
నిద్రబోవకుఁడీరలు ♦ భద్రముగను.

మిగిలిన రెండుజాములుఁ గాచితిమేని యా మైరావణుండింక రాజాలఁడు జాగ్రత. నేనిదే కోటనుఁజుట్టివచ్చి స్వాములవారి సన్నిధి కేగెద. (కోటచుట్టు దిరిగి లోనకేగును.)

[ప్రవేశము: సుగ్రీవుఁడు.]

సుగ్రీ—మారుతీ ! మేల్కొనియుంటివా ?

ఆంజ—నిదురించుచుంటినను కొంటివా ? సుగ్రీవా ! రామలక్ష్మణులు సుఖులై యున్నవారలే గదా ?

సుగ్రీ—ఇంతవరకు సురక్షితముగ నున్నవారు. నీవుమాత్ర మితరుల లోనం బ్రవేశింపనీక కడుంగడు జాగరూకుఁడవై యుండుము.

ఆంజ—మంచిది. రఘువీరుల భద్రముగఁ గాచియుండుదు.

సుగ్రీ—నేనిదే కోట నొక్కసారి గలయఁదిలకించి లోనికేగెద. (చుట్టు దిరిగి లోనికేగును.)

[ప్రవేశము: సుషేణుఁడు.]

సుషే—ఆంజనేయా !

ఆంజ—ఓరీ ! నీవెవ్వఁడవు ?

సుషే—మారుతీ! నీకు మతిపోయెనా? నేను సుషేణుండఁగానా ఇట్లనెదవేమి?

ఆంజ—సుషేణా! రామలక్ష్మణులు సుఖముగనుండిరా?

సుషే—ఆఁ. సుఖముగ నిద్రించుచున్నారు.

ఆంజ—భద్రముగఁ గాచుచుండుము. మాయకాడు వచ్చువేళయిదియే.

సుషే—చిత్తము. [కోటచుట్టు దిరిగి లోనకుఁ బోవును]

[ప్రవేశము: విభీషణుఁడు.]

విభీ—కపిపుంగవా!

గీ. నిన్నుఁ జూడఁగఁ గనుపూర్ణ ♦ చున్నదిత్తి
నున్నవాఁడవు, జాగ్రత ♦ నుండుమన్న!
రేయి సుఁడు వచ్చునట్టి యిదే ♦ రణసుధీర!
కాచియుండుము నెల్లతోఁ ♦ గాలిపట్టి!

ఆంజ—విభీషణా! రఘుకులోత్తములకు క్షేమమేగదా?

విభీ—ఇదంతయు నీ దయయేగదా?

ఆంజ—ఏట్లనకుము. అంతయు శ్రీరామమహిమయే.

విభీ—చిత్తము. మారుతీ! నేనిదే సముద్రంబునకేగి స్నాతుండనై వచ్చెద. నేవచ్చువరకు మీరలఁ జెల్వొందఁ సంచరింపుము.

ఆంజ—విభీషణా! స్నానమాచరింప నేగెదవా? నీ స్నానసంధ్యానుస్ఠానములెల్లి సూర్యోదయానంతర మొనర్చుకొనరాదా?

విభీ—మారుతీ! క్షణకాలములో వచ్చెద. ఏమియు భీతిలేదు. రామలక్ష్మణులు విశ్రాంతిగ నిద్రించుచున్నవారు. నీవుమాత్రము లోని కెవ్వరిని జొరనీక సప్రమత్తుండవై చరింపుము. నేనిదే సముద్రంబున కరుగుచుంటిని.

ఆంజ—ఓహో! కోట నొకసారిఁ దిలకించి పొమ్ము.

విభీ—అట్లనే [కోటచుట్టుఁదిరిగి నొకవైపునకుఁ బోవును.]

ఆంజ—[స్వ] ఆహా! కన్నులు కూరుకొనిపోవుచున్నవి. ఇంకను రెండుయామములు గడింపవలెను. (ఆవలింపుచు) రామరామ

[ప్రవేశము: మైరావణుఁడు] విభీషణాకారమున ఒకవైపున.

ఆహా! ఇదియే మంచిసమయము. విభీషణాకృతిఁదాల్చిన నేను ఆంజనేయునికడకుంజని

చం. కపటపువాక్యముల్ నిజము ♦ గాఁగనుపట్టఁగ జేసి నమ్మికన్
బటుతరలీలనిల్పుకొని ♦ పట్టుగ రాముని లక్ష్మణున్వెసన్
దిటవుగఁబట్టి కాళికడ ♦ దీర్చుకొనందగు వైరమంతయున్
జిటికెలో జేతునిపనిని ♦ జక్కముగా వనచరాళి యాఁబుగన్.

నిక్కముగ, నే విభీషణుని రీతిగ వేయుంటిని, నన్ను వనచరాధములు గుర్తించగలరా? ఆతమూర్తపుయోచన ఫీంద్రాసుఁగలదా? లేదు లేదు. ఇంక జాగుసేయక ఆంజనేయునితో సంభాషించివిపోయెద విభీషణుం డిందువచ్చిన నాగుట్టు బట్టబయలగును. (ఆంజనేయుని కడకు వచ్చును.)

ఆంజ—ఓరీ! నీ వెవ్వఁడవు?

మైరా—నేను విభీషణుఁడను.

ఆంజ—విభీషణా! స్నానమునకేగెదనంటివే. ఇప్పుడే స్నాతుఁడవై వచ్చితివా?

మైరా—(స్వ) ఇదియే మంచిసమయము. ఇప్పుడే నామాయను నుప యోగింపవలయు (ప్ర) మారుతీ! ఇంకను స్నానమాచరించ లేదు.

ఆంజ—ఎందులకు?

మైరా—మైరావణుఁడువచ్చి రామసౌమిత్రులఁ గైకొను నను భీతిచే మరలవచ్చితిని. రామసౌమిత్రులఁ జూచిపోయెదఁగాక. లోన కేగ ననుజ్ఞ నిచ్చెదవా?

ఆంజ—మంచిది. భద్రముగ నుండుమని వానరప్రముఖులకుం జెప్పి రమ్ము. మైరావణుఁడు వచ్చువేళ యిదియే.

మైరా—(లోనికేగి వెలుపలకువచ్చి) (స్వ) ఇప్పటికి నాకార్యము నెర వేరినది. రామలక్ష్మణులు మైమరచునట్లు మతునుపయోగించి

గైకొనివచ్చితిని. అహా! మైరావణుఁడన్న సార్థకనామము నాదియేగదా? ఇంక నిందు మసలరాదు. స్నానమున కేగిన విభీషణుఁడు రాఁగలఁడు. నే నింక మార్గముఁ బట్టెద గాక. (ప్ర) మారుతీ! నే నిదే స్నానమున కేగుచుంటిని. రామలక్ష్మణులు లోన సుఖముగనున్నవారు. మారుతీ!

గీ. రావణుఁడు వచ్చుతరి యిదే ♦ రహిమఁ గోడ
మాయమంత్రమ్ములకు సద్వి ♦ తీయ బ్రహ్మ.
కాన జాగరూకతఁగలి ♦ కాచియుండు
రామలక్ష్మణులను నీవు ♦ రణసుధీర!

వాతజాతా! భద్రముసుమా? నిన్ను నమ్మి యేను జొప్పించుం టిని తుదకెట్లుజేసెదవో? నీయిష్టము. నియమమతి రోష్యన నే నిదే పోవుచుంటిని.

ఆంజ—విభీషణా! ఊరక స్వస్తిఁజెప్పెదవేమి? పొమ్ము. తీవ్రముగ రమ్ము. మైరావణుఁడు మాయకాఁడుసుమా?

మైరా—ఔను! వానిని నమ్మినాలకి సేగదా మరలఁ దిరిగివచ్చి రామ లక్ష్మణులఁ దిలకించినది. నేనిదే పోవుచుంటిని. (పోవుచు) [స్వ] ఆహా! నాప్రతిన నీఱినది గదా? విభీషణుఁడు సముద్రమునుండి రాకమున్నే యీ రామలక్ష్మణుల కాళికాలయముఁ జేర్చెదగాక. (చంకనున్న పెట్టెందిచిచూచి) ఆహా! ఏమిదీని తేజము? అర్కకులో త్తములన వీరికేఁజెల్లును? ఔరా! ఏమి వీరి భుజబలపటిమము? వీరిమోముంజూడ మిగుల శూరులని భీతి గొల్పుచున్నయది. ఎట్టి భుజబలపరాక్రములైననేమి? నాచేఁ జిక్కిరిగదా? ఇంకెందేగగలరు? కాళికాదేవికి వీరినిఁ బలియిచ్చిన నాకోర్కెఁ దీరఁగలదు? నేనిచ్చట మసలరాదు. లంకకేగెదగాక. [పెట్టెను సవరించుకొని పై కెగిరిపోవును]

[ప్రవేశము: విభీషణుఁడు] (ఒకవైపున)

విభీ—హనుమా! రఘువీరులకు క్షేమమేగదా?

ఆంజ—ఓయీ! రక్కసీ! నీ చారిత్రమంతయు వింతగను హాస్యము గను నుండెనదే? స్నానమాచరించి వచ్చెదనని చెప్పి రెండు సారులు తిరిగివచ్చితివి. ఇప్పుడేగదా పోయెదనని చెప్పి పోయితివి. మరల వచ్చితివేమి? ఔరా! రక్కసి మోసకృత్యమంతయు వెలిబుచ్చుచుంటివే?

విభీ—ఏవేమి? స్నానమాచరించుటకుం జనినేనిదేగదా వచ్చుచుంటిని. ఈలోన రెండుసారులువచ్చితినని బల్కుచుంటివే. ఇదంతయు వినవితంగనున్నదే? మారుతీ! నేను రెండుసారులు వచ్చినదిని క్కవమా? కల్ల.

ఆంజ—విభీషణా! ఎంతమాయకాడవోయి. నన్నే మోసముం జేయందలంచితివా? చాలుచాలు. నీరాక్షసకృత్యము.

విభీ—(స్వ) ఆహా! ఏమియీయాయ? నేనిచ్చటికిదేయరుదెంచితినే? ఔరా! మైరావణా! నేడు కపటకృత్యమొనరించితి వలియీ మారుతివాక్యముల వలన నేం దెటపడుచున్నది. హా! ఎంతమోసకాడవురా? (ప్ర) ఆంజనేయా! హాస్యమునకై యిట్లుబల్కుచుంటివా? లేకనిక్కవముగ నన్నుంచూచితివా?

ఆంజ—హాస్యము? నీతోడహాస్యమాడుటకు నాకుంగోర్కె యానుకొంటివా? ఇందతయుసత్యమే.

విభీ—అయ్యో! మారుతీ!

ఉ. మోసముంజేసె రావణుఁడు ♦ మూర్ఖమనీషుఁడు! మీాదనెట్టులో
కేసరిపుత్ర! వానికథఁ ♦ గేవలముంగన మాయలోకమే
బాసయొనర్చెదర్ విను ది ♦ వాకరవంశ్యుఁడు రామునాన, నే
నీసరివచ్చితిన్ నిజ మి ♦ దేఁజుమి, మజ్జనమూడి సత్వరన్.

ఆంజనేయా! ఇదివగకుతరిగాదు. సత్వరము లోనకుంజని రామ సౌమిత్రులఁజూడ మనము తత్తరించుచున్నయది. శ్రీరాము దర్శనము నకు శలవొసంగుము.

ఆంజ—విభీషణా! ఏమి నీకల్ల బొల్లిపల్కులు? వినందిలకించిరమ్ము.

విభీ—[లోనకుంజని సుగ్రీవాంగదాదులతో వెలుపలకువచ్చి]

ఉ. మారుతి! మోసమయ్యెగద? ♦ మాంత్రికుడౌచు ద్రివిష్టపంబులున్
భోరుచలంగఁ ద్రిమ్మరిలు ♦ పోటరియౌ మయిరావణుండు నా
తీరునవచ్చి యర్కజులఁ ♦ దీసెనులో పలనుండి యక్కటా!
క్రూరుఁడు! మాయఁజేసి ♦ మన కుత్తుకలన్వెసఁగోసి పోవఁగా?

అంజ—[కోపముతో]

శా. ఓసీక్రూరుఁడ! మోసకారి! కుమతీ! ♦ యోసీచ! నిన్నిప్పుడే
బేరున్ మాయగఁ జీల్చివైతుఁగనమా? ♦ ప్రేమంబుజూపించిటుల్
గారాత్మా! వడిరామలక్ష్మణుల! వే ♦ గొంపోతివా? పాతకీ!
ధీరుంజాంజని పుత్రుడంచెఱుఁగవా? ♦ దిగ్భ్రాంతు లల్లాడవే?.
ఓసీ! విశాచనాధమా! ఖలమతీ!

మ. వినదంబంతయు జెప్పుదక్కనిటనిన్ ♦ పీడించెదమా రక్కసీ!
యశమున్ గైకొని యున్నవాఁడవటనే ♦ నాలించితిన్గాచితిన్
పసమీరన్ వడిబట్టి నీశిరము ద్రుం ♦ పంబూనితింజూడు మో
పశువా! జూచెదనిట్టి మాయపను వెబ్బాఁగిన్ లెనంనాగునా?

(అని లేచికొట్టను. కోటయంతయు వ్రాడిపడిపోవును)

ఓసీ! రాజద్రోహీ! రామలక్ష్మణుల నెందు దాచివచ్చితివి? సత్యముఁ జెప్పుము. లేకున్న నిన్నిం కి ప్రాణములతో నుంచుటకల్ల. ఏమియు నెరుంగనివంగివలె పలుమారులు నాకడకువచ్చి రఘువీరులు భద్రము సుమా? భద్రముసుమా? యని నమ్మించి తుదకింత కార్య మొనరించితివా? రక్కసులను కింతయుఁ గొసినను నమ్మరాదు. సత్వ రముగ సత్య ముగ్గడింపుము. లేకున్న యిదె నీ ప్రాణవాయువులఁ దీతునని నమ్ముము దురాత్మా!

విభీ—(స్వ) అయ్యో! నాగ్రహచారమా! ఏమియు నెరుంగనినన్నిట్లే తెఁడు నిక్కచ్చిగదండిపనెంచెనే? హా! దైవమా! పేరునన్నె ట్లునమ్ముదురు? రక్కసులుమాయలమారులని లోకవిదిత మేగదా? అయ్యో! రామచంద్రా! తుదకెట్టిగతిగల్గినది? నిభక్తుకుఁడనే? సర్వదానీపదారవింద సేవాసక్తుండనే? నిరం తరము నీపావననామామృతమునుగ్రోలుచు ఆనందమునఁగా

లముగడుపుచుంటినే ? ఇట్టినాకేన లేని సంకటములఁగల్పింప న్యాయమా ? ఔ సాను ! భక్తుల మనమారయుఁదరిలే నియమముల ముంచుచుందువనివిందు నేఁటికయ్యదినా కేతగిలివచ్చినది. ఇట్టితఱి నేభీతిల్లక ధైర్యమూని యీమారుతికిం జెప్పకొని మన్నింపవేఁడఁగాక (ప్రి) అయ్యా ! మారుతీ !

శా. ఆపద్బాంధవునిలోఁ బనే నెరుగన ♦ య్యా ! యిట్టిదుర్మార్గముం
బాపాత్ముం డెవఁడాచరించెన కటా ! ♦ బ్రాహ్మణ్యముం జెప్పవే ?
కోపంబుం వడిఁబూని పైఁబడి నిటుల్ ♦ గొట్టంగ న్యాయమే
నిపాదాబ్జయుగంబు సాక్షిగ మదిం ♦ నేఁప మొగ్గం జుమీ.

అన్నా! మారుతీ ! ఈసాహసకార్యం బేనెరుంగ. మన్నింపుము.

అంగ—

ఉ. మోసముఁ జేసి మారుతికి ♦ మ్రొక్కుచునుంటివ ? మాయకాఁడ! స
వేసములిందు సాగవిక ♦ వేగ వచింపుము సత్యమంత ? వి
బాసలు జూచి నమ్మితిమి ♦ భక్తుఁడవంచుఁ దలంచి యెంచి నీ
వీసరి రామలక్ష్మణుల ♦ నెంతలొ మాయముఁ జేసితౌ బళా !

ఓరీ ! నీవొనర్చిన తెలఁగల్లఁ దాపకఁ జెప్పుము. దానవకృత్యములు దాగునని యెంచితివా ? దుర్మతీ ! రాజద్రోహీ ! (కొట్టును)

విభీ—[స్వ] గీ. కటకటా ! యేమి సేతుని ♦ కాలమహిమ
"అక్కరకు వచ్చువానికే ♦ హాని వచ్చు"
నన్న సామెత నిజమయ్యె, ♦ ననుదరిమి.
బట్టిచంపంగ వచ్చెను ♦ బాపమనక.

[ప్ర] వనౌకసులారా ! నేనెన్ని విధములఁ బ్రార్థించినను వినక నన్నుఁ జంపసాహసించెదరా ?

సుగ్రీ—ఓరీ ! ద్రోహీ !

గీ. నంగవలె జేరిమాగుట్టు ♦ నుం గనుగొని
యింతకార్యంబు జేసితౌ ♦ హంతకారి !
పగులఁగాఁగోసి నిను వ్రేల్చ ♦ పాపమగునె ?
రఘుకులద్రోహి వంచుఁద ♦ లంచనైతి.

నిన్నుసాధించిబాధించి సంహరించకవీడుదుమనిదలంచితివా ?
సత్యమంతయుజెప్పుము. (కొట్టబోవ)

జాంబ—[వారించి] సూర్యసూతీ ! ఆగుమాగుము. ఓయీ ! విభీషణా
ఏలనీకీరద్ది ? నిజముగ్గడింపుము. క్షమింపఁబడుదువు,

విభీ—తాతగారూ ! మీపదములసాక్షిగ రామలక్ష్మణులకపకారమే
నొనరించియుండలేదు. అట్లొనర్చితినేని మాతృద్రోహ మొనర్చి
నయాన.

ఆ జ—తాతా! వీడెన్ని బూటకములబల్కిననునేనునమ్మను. ఈకార్య
మునకితఁడే కారకుఁడు ఎట్లన ? నేనమ్మునట్లనేకసారులు రామ
లక్ష్మణులు జాగ్రత జాగ్రత యనిచెప్పిపోయె, పోవునప్పుడెట్ల
నోమోసముఁజేసియే పోయినాఁడు. మైరావణుఁడు మాత్రము
రాలేదు. ఇదిసత్యము. సత్యము.

విభీ—అయ్యా ! మారుతీ ! అనేకసారులునేనిటఁజేరి భద్రమనిచెప్ప
యుంటినని పల్కుచుంటివి. యిదియంతయు మైరావణుని మాయ
గానివేరుగాదు నామాటనమ్ముఁడు.

జాంబ—ఇది మైరావణుని మాయ యెట్లగును ?

విభీ—చిత్తగించుఁడు. బాల్యమున నేనును మైరావణుఁడును అసురా
చార్యుండగు శుక్రాచార్యునికడ విద్య నభ్యసించుచుంటిమి.
అట్టితరి యొకానొకదినమునం దాతఁడు నన్నుంగని ఓయీ !
విభీషణా ! నీవు చాల చక్కనివాఁడవు. కుశాగ్రబుద్ధిగలవాఁ
డవు. కావున నీరూప మేఁతుగడియలు నాకొసంగిన నాకు సం
తసమగునని పల్కెను. అందులకు నేను స్నేహభావమున
నిట్లడిగెగదాయనియు ఇదంతయు కేరడమనియు నమ్మి యం
దుల కంగీకరించితిని. వాఁడు నాటివాక్యములు గుర్తించుకొని
నేనులేని యదనెరిఁగి కుహనావిభీషణుండై యిట్టి మోసమొనరి
ర్చెను. గాని నే నేమియు నెరుంగను.

జాంబ—ఇదంతయు నిక్కువమా ?

విభీ—అంతయు సత్యము.

అంగ—ఐన వాని మర్మమెల్ల నీవెఱుఁగుదువా?

విభీ—అతని గుట్టెల్ల నే నెఱింగియే యుంటిని. చెప్పెదవినుఁడు. దశకంఠుని లంక కెడమభాగమున దశయోజనంబులపైని చిత్రవిచిత్రంబగు నొక యుద్యానముఁగలదు. అందనేక సుందరలతాతరులచేతను, మనమున కానందమొసఁగు సుమజాతులచేతను, ఖండచక్కెరలను మించు రుచ్యమైన ఫలసముదాయములచేతను, నిండియుండి యుల్లమును కొల్లలాడింపఁజేయుచల్లనిగాలిచే నానసలక్ష్మి తేజరిల్లుచుండు నందు జేరువానికి నీవనచే విసమెసఁట్లు మలయమారుతము కొల్లకొల్లవచ్చుచుండును. ఇట్టినందనోద్యానమున కనతిదూరమున చతురాకృతిఁ గల్గిన నొక రామణీయకమైన కొలనుగలదు. అందు వివిధవర్ణంబులచే కన్నుఁగవలకు విందుఁగొల్పు నరవిందములు విలసిల్లుచుండును. అందు మధ్యభాగమందుఁగల పెద్దయాకృతిఁగల తామరపుష్పముంగని సూక్ష్మరూపమున దానియందుఁ బ్రవేశించి చనఁగా నామార్గము సర్వసంపదల కాలవాలమై సర్వసౌఖ్యముల కునికిపట్టయి. దుష్టరక్కసులకు స్థానమై పాతాళలంకయని ప్రఖ్యాతిచే విలసిల్లుచుండును. అట్టి లంకలోనికి ప్రవేశించి మాయావియగు నామైరావణునిఁ బరిమార్చి రామలక్ష్మణులఁ దేవలయు. ఇదియ వానిమర్మము.

జాంబ—హనుమా! యాలించితివే? తొల్లి సీతాన్వేషణమునకుఁగూడ నీవే సాహసించి లంక యకలంకలీలఁ జొచ్చి కార్యసిద్ధి గొనిన ధృతివి. నేఁడును రామలక్ష్మణుల రక్షింప నీకన్న ధైర్యవంతుఁడును, సాహసవంతుఁడు నెందునుఁ గాన్పింపఁడయ్యెఁ గావున రామకార్యాసక్తుఁడవు. నేనింతగ జెప్పనేల! వేగముగ పయనమై కార్యసాఫల్య మొనర్చుకొని రమ్ము.

అంజ—తాతా! నన్నింతగ నెగ్గింపవలయునా? ఇదే పయనమగుచుంటిని [విభీషణుని చూచి] ఈక్రూరాత్ముని! యీదుష్టుని!

యీ రాజద్రోహుని! నే వచ్చువరకుఁ జాగరూకులై గాఁచుడు. జాగ్రత. కపటోపాయములఁ బన్ని పాఱిపోవునేమొ! అట్లు వీడు పలాయితుండయ్యెనేని మీ మానప్రాణములు మీకు దక్కవు.

అంగ — మారుతీ! ఈ రాజద్రోహిని! వదలుదుమా? వీడెందేగినను సాధించి వేధించి చక్కడంతుముగాని నీవిఁక శీఘ్రముగ పయనముఁగమ్ము. వీని వీడుట స్వప్నగత వృత్తాంతమనిఁ దలంపుము. నీవు పోయిరమ్ము.

ఆంజ — తరుచరులారా! నే నిదేపోవుచుంటిని, జాగ్రత!

వాన — మంచిది పోయిరమ్ము.

ఆంజ — (ఎగిరిపోవును)


సుగ్రీ — వనౌకసులారా! మారుతిరాకకై వేచియుందము రండు.

అంగ — ఔను! ఇందేలరందు పోవుదము.

అందరు నిష్క్రమింతురు. యవనిక జారును.



ద్వితీయాంకము.





శ్రీ

మారుతి మైరావణ సంగ్రామము.



తృతీయాంకము.

ప్రథమరంగము—పాతాళలంక.



[ప్రవేశము: ఆంజనేయుఁడు, మత్స్యవల్లభుఁడు]

మత్స్య—

ఉ. ఎవ్వఁడవోరి? వానరుఁడ! ♦ యేమిపనింబడి వచ్చితివ్వు నీ
క్రొవ్వడఁగింతు జూడుమరి ♦ క్రోధమిగుర్పఁగ నొక్కవ్రేటుచే
నివ్వసుధాతలంబునకు ♦ నీకుణమర్పణసేతుఁ జూడు సు
మ్మివ్విధి నిట్టిలంక, జొరు ♦ టేల? నిజంబు వచింపు దుర్మతీ!.

ఓరీ! నీవెవ్వఁడవు? యిందేలవచ్చితివి? మైరావణుని యాజ్ఞ లేనిది యెవరు యీలంక ప్రవేశింప నధికారము లేదుగదా? నీవేల వచ్చితివి? సత్యముఁ జెప్పుము. రక్షింపఁబడుదువు.

ఆంజ—ఓరీ భటుఁడా!

ఉ. లంకనుఁజూడనెంచి యిక ♦ లంకమతింజను దెంచినాఁడ నే!
జంకక లోనికేగుటకు ♦ జాడవచింపుము క్షేమమౌను నీ
వంకిలి యేలచేసెదవ ♦ హా! మధురంబగు బుద్ధి నిచ్చెదన్
లంకను గాయువాఁడ! విను ♦ న్యాయముఁదప్పి చరింతునే బళా!

ఓరీ! మీలంక బహురామణీయకమై వాపీకూపతటాకంబుల చేతను, సుందర హర్మ్యములచేతను, నందనోద్యానములచేతను మిగుల వింతగనుండునని విని చూడవచ్చితిని. ఒక్కపరి లోనికిం జోనిమ్ము. (పోవంబోవ)

మత్స్య—(కొట్టి) ఓరీ! ముదుసలికోతీ! ఎందేగెదవు? హద్దు మీరెదవా?

ఆంజ—(కోపమున) ఓరీ! నీచాత్మా! నన్నుం బలవిహీనునిగ నెంచితివా? నన్ను మొత్తెదవా? చేవగల్గిన నీబలముం జూపుము.

మత్స్య—నాచేవఁ జూపవలయునా? ఐన రమ్ము.

[యిర్వురు యుద్ధము సేయుదురు.]

ఆంజ—(స్వ) వీడెవ్వడోగాని వీనిబారిం బడ తనువెల్ల డస్సిపోయినది. శరీరమెల్ల వడంకుచున్నయది. ఔరా! ఏమి. వీనివీరవిక్రమము? (ప్ర) బాలుఁడా! నీవెవ్వనిపుత్రుండవు? నీనామ మేయ్యది? సత్యముం దెల్పుము.

మత్స్య—ఏమి నాకులగోత్రము లడిగెదవు? నాతోడసంబంధ మొనర్చెదవా? ఛీ! పిరికిపందా! ఆవలకుం బొమ్ము.

ఆంజ—డింభకా! నీవు చాలశూరుడవు. నీధైర్య సాహసంబులకు మెచ్చి నీతలితండ్రులెవ్వరో విని సంతసింతమని యెంచి ప్రశ్నించితిని.

మత్స్య—అట్లనా? పాపము. ఐన వినిసంతసింపుము. ఈయుక్తిఁబన్ని ప్రాణములు రక్షించుకొనఁదలచితివిగాఁబోలు. ఓయీ! వినుము. సీతాన్వేషణముకొరకు రామసుగ్రీవుల పనుపున వాయుపుత్రుఁడగు అంజనేయుండు సముద్రోల్లంఘన మొనర్చునెపుడు మార్గాయాసముచే నాతని తనువునుండి చెమ్మటబొట్టు సంద్రంబునఁబడెనట. అంతనొక మత్స్యమాబిందువును పానమొనరించెనట. ఇట్లు పానమొనర్చిన కొన్నిదినములకామత్స్యము గర్భవతియై నన్నుంగనెనట. మత్స్యమునకు అంజనేయునివలన యుద్భవించినవాఁడనగుటచే నాపేరు మత్స్యవల్లభుండ

దురు. నాతండ్రి బాహుబల పరాక్రమశాలియగు నాంజనేయుఁడు.

ఆంజ—[కౌఁగిలించుకొని]

మ. కొడుకా ! యెన్నఁడిలో నెఱుంగకను బల్ ♦ గోష్ఠీదేశమున్ బాసితిన్
సడలంగొట్టిన పాపినైతి నకటా ! ♦ సంగ్రామరంగంబునన్
దడిసెన్ రక్తముతోడ నీతనువు నే ♦ దప్పొంతయో జేసితిన్
బుకుతా ! కష్టపుకాలమిట్లు మనకున్ ♦ బుత్తెంచె నాకైక చేన్.

తనయా ! నన్ను వేఱుగనెంచి మనమున యీర్ష్య వహింపకుము

మత్స్య—

ఉ. మాయలఁబల్కుచుంటివో ? మంచిగ సత్యముఁజెప్పినావవో ?
వాయుసుతుండనంచనఁగ ♦ వానర ! నమ్ముటయెట్లుజెప్పు ? నీ
కాయము బెంచిచూపితివ ♦ కల్గునునమ్మిక నామనంబునన్
జేయుమితండ్రివంచెరిగి ♦ చేతులనెత్తినమస్కృతుల్ వడిన్.

అయ్యా ! నిన్ను నమ్మజాల. నాకు ! దండ్రివగుదువో లేవో ?
నేనెట్లునమ్ముదును ? నీవచనములుసత్యమైన నీనిజరూపముఁజూప వేడెదను.

ఆంజ—డింభకా !

ఉ. భీతినిబొందకుండుమది ♦ భీకరరూపమునీకుజూపెదన్
సీతకుజూపినట్టులుగ ♦ శీఘ్రము మెనమ్మగపుత్రరత్నమా !

(అంతలోన బెద్దధ్వని విశ్వరూపముఁజూపును.)

మత్స్య—భీతినిగొల్పుచున్నయది ♦ భీకరరూపముఁజూడఁజాల, నే
నీతివొరంగిబల్కితిగ ♦ నింపకుతండ్రి ! నమస్కరించెదన్.

తండ్రీ ! యింకనీభీకరరూపముఁజూడఁజాల శాంతినొందుము, శాంతినొందుము. కనులుమిరుమిట్లుఁగొల్పు చున్నయవి.

ఆంజ—పుత్రకా ! యిప్పటికైననమ్మితివా ?

మత్స్య—తండ్రీ ! అవివేకినగునన్ను క్షమింపుము. [పదములపైఁబడును.]

ఆంజ—తనయా! లెమ్ము. నేను రాముకార్యార్థుడనై వచ్చితిని. నీలంకయందుగల మర్మములెల్ల నాకుం దెల్పి రామలక్ష్మణులపై రావణుం డెందుంచినది సత్యముం జెప్పుము.

మత్స్య—తండ్రీ! నన్నిట్లడుగుట ధర్మమగునా? యాతని యన్నంబు దిని యాతని మర్మముం జెప్పుట రాజద్రోహ మగునుగదా? ఐనను నాకుం దండ్రివగుటచేతను, రాముకార్యార్థివై వచ్చుటచేతను నీకొక యుక్తిం జెప్పెద నాలకింపుఁడు. ఈ ద్వారము దాటితివేని యొక తామరకొలను గలదు. దానిప్రక్క నొక ద్వారముగలదు. అందుజొచ్చి తులారంధ్రమున బోయితివేని అందనేక రక్కసిమూకలు గలవు. వారింబరిమార్చి ముందు నకేగిన లంకాపురి ధ్వజ స్తంభము గాన్పించును. అక్కడనైతము లెక్కకు మిక్కుటమగు రక్కసిదళములు గలవు. నీవా దళములం బరిమార్చిపోయిన అందు కాళికాలయముం బొడకించఁగలవు. అంతయు నీ కచ్చటనే విశదమగును.

ఆంజ—తనయా! అట్లనే బోయెద. నీకు శుభమగుగాక. నే నిదే పోయివచ్చెద.

మత్స్య—తండ్రీ! శలవొసంగ వేడుచున్నాడ.

ఆంజ—మంచిది నిలుపుము. [నిష్క్రమించును.]

మత్స్య—[స్వ] నేటితో నీ మైరావణుని కొంపగూడ కూలఁగలదు. వీనికి వినాశకాల మాసన్నమగుటచేతనే రామలక్ష్మణులం దెచ్చి కాళికాలయమున బెట్టినాఁడు. మూర్ఖులకు బుద్ధిమంతులు దెల్పు హితములు హితములుగదా?

యవనిక జారును.

[ఒక బయలు—తామరకొలను ప్రాంతము.]

(ప్రవేశము: ఆంజనేయుడు, ఆసీనుఁడై.)

ఔరా! ఏమీ రక్కసిముండకొడుకుల దుండగములు? వీండ్రను వధించలేక విసికి వేసారితిని. అబ్బ! ఎందరెందర్ని లెక్కింతును

నేల యీనినదో యనునట్లు తండోపతండంబులు వచ్చి నా కోపాగ్ని కాహుతులైరి. ఇంకను లెక్కకు మిక్కుటంబుగ నుండిరట. వారిని గూడ బొలియించి శ్రీరాముని సోదర సహితముగ దర్శించి ఆ పైని కార్యము సాధించెద. ఇంక పోయెదగాక.

(నిష్క్రమించును.)

ద్వితీయరంగము—తులాయంత్రము.

[ప్రవేశము: దోర్దండి, కనకకలశమున. ఆంజనేయుడు, ఒకవైపున.]

దోర్దం—(స్వ) హా! రామచంద్రా! దుష్టుడగు నీ మైరావణుని మాయల కేలతక్కితివి? అయ్యో! యీ దురాత్ముడు నేడు మిమ్ముల స్నాతులగావించి కాళికాదేవికి బలి నొసంగుటకు ప్రయత్నమున నున్నవాడు. అయ్యో! రామా! సద్గుణధామా! నీకెట్టి దుస్థితి చేకూరినది?

గీ. రామలక్ష్మణులార! మై ♦ రావణుండు
మిమ్ము జంపంగనెంచి స్నా ♦ నమ్ము సలుప
నెంచి, సలిలమ్ముగొని రమ్మ ♦ టంచు నన్ను
బంపినాడు, నన్నిప్పుడా ♦ పాపుడకట!

అయ్యో! రామచంద్రా! మిమ్ము వధింపనెంచిన యియ్యసుర కార్యమునకు కారకురాలను నేనుగదా? నే నీజలముంగొని చనినంత మిమ్ము స్నాతులం గావించి వధింతునని ప్రతినపట్టెనే? అయ్యో! నేనేమి సేయుదును? నాకేమియుం దోచకున్నయది. రామా! నీ కపకార మొనరించిన దుష్టులీలోకమున మనగలరా? హా! నే నీకార్య మెట్లొనర్తు? తండ్రీ! రామచంద్రా! నీ దాసురాలనగు నన్ను గాచి బ్రోవ వేడుచున్నదాన:—

ఆంజ—[స్వ] ఆహా! ఈమె ఎవ్వతై? యుండనోపు? ఈ మహాతల్లి శ్రీరామునిగూర్చి మిగుల వాపోవుచున్నయది. ఈమె ఎవ్వ

రో విచారించెదగాక (ప్ర) అమ్మా! నీ వెవ్వ త్తివో యెఱుంగఁజాల. శ్రీరామునిగూర్చి మిగుల సంతాప మందుచుంటివి శ్రీరాముఁడు సోదరసహితుఁడై యెందున్నవాఁడో యెఱింగినఁ దెల్పవేఁడెద.

దోర్ద—అయ్యా! నీ వెవ్వరవో యెఱుంగఁజాల. నేను మైరావణుని సోదరిని దోర్దండియనుదాన. దుర్మార్గుండగు నాయగ్రజుండు, రామలక్ష్మణుల వధింప నెంచి వారిని స్నాతులఁజేయ, సలిలంబుఁ గొనిరమ్మని నన్నిందు బనిచెఁనాఁడు. "నేఁడువారిగతి యెట్లుండెనోగదా? యని వగచుచుంటిని." నీవెవ్వరవు? యిందేలవచ్చితివి? సత్యముఁ జెప్పవేఁడుచున్నదాన.

ఆంజ—అమ్మా! నీవు మిగుల భక్తురాలవు సంతసించితిని. తల్లీ! నేను శ్రీరామదూతను. క్రూరుండగు నీ మైరావణుండు, రామలక్ష్మణులఁ దోఁడ్కొని వచ్చుటెఱింగి, వారిని రక్షింపనిందు వచ్చినదూతను. నీచే శ్రీరాములవార్త లెఱింగి సంతసించితిని. నీ దర్శనముచేఁ గృతార్థుఁడనైతి. ధన్యుఁడనైతి. మహానంద భరితుఁడనైతి. శ్రీరాముం డెందుండినది, నాకుం దెల్పి తన్మూరడించి, రామసౌమిత్రుల ప్రాణరక్షణ మొనర్పవేఁడుచున్నాఁడ.

దోర్ద—ఆంజనేయా! వగవకుము. ఇపుడు రామలక్ష్మణులు కాళికాలయమునఁ గలరు.

ఆంజ—అమ్మణ్ణీ! నాకా కాళికాలయముఁ జూపవేఁడెద.

దోర్దం—అన్నా! నీవచ్చటి కెట్లురాఁగలవు? అనేకులగు రక్కసులు గలరు. వారు నిన్నుంగనిన, మోసమగునే?

ఆంజ—అమ్మా! నీదయయున్న సూక్ష్మరూపము ధరించెదను. ఎట్లైన నన్నా కాళికాలయమునకుఁ గొనిపొమ్ము.

దోర్దం—అన్నా! వీ వేరూపు ధరించెదవు?

ఆంజ—నీవు జలమ్ముకై కలశముఁ గొనివచ్చితివిగదా?

దోర్దం—ఔను! ఏమ?

ఆంజ—నేనందు మండూకరూపము ధరించి ప్రవేశించెదను. నీవు నన్నాలయముకడ డించుము.

దోర్దం—మంచిది. అట్లనే ప్రవేసింపుము.

ఆంజ—రామరామ రామసీతారామరామ [అని కప్పరూపము ధరించి కలశమునఁ ప్రవేశించును.]

దోర్దం—(జలముచే కలశము నిండించుకొని తులారంధ్రమునఁ ప్రవేశింపుచుండగ నది విరుగును. పెద్ద ధ్వనికల్గును. బిందె పడవైచును.) తెగలేచును. లోప గాళికాలయము గనుపడును.

[ప్రవేశము: కొందరు రాక్షసులు.]

రాక్ష—ఓసీ! దుష్టాత్మురాలా! యీలంకలోని కెవ్వనినో విరోధినిఁ గొనివచ్చితివి. అందుచే నీ తులారంధ్రము విరిగినది. లేకున్న నట్లగునా? దుర్మతీ! ఎవ్వనిఁదెచ్చితివి? సత్యముఁజెప్పుము. చెప్పకున్న నిన్నిదే ఖండింగెదము. (మీాది కేగెదరు.)

ఆంజ—(కలశమునుండి విశ్వరూపమున లేచి కోపముతో)

ఉ. ఔర! దురాత్మురాలర! మిము ♦ నందరనిప్పుడు నాదుశక్తిచే
మారణఁజేతు జూడుడిక ♦ మంత్రముతంత్రముతోడ సత్వరన్
బీరముజూపి యుద్ధమున ♦ భీమబలుండని పేరుగాంతు నా
శ్రీరఘురామలక్ష్మణుల ♦ శీఘ్రమె మోడ్చానిపోదు జిమ్మికన్.

రాక్ష—ఓరీ! కోతీ! యుద్ధము జేసెదవా? రమ్ము చూతము.

ఆంజ—ఓరీ! పిరికిపందలారా! రండు రండు. జాలమేల జేసెదరు?

[వాలముచే కొట్టును. రాక్షసులు క్రిందఁబడి చత్తురు.]

అమ్మా! దోర్దండీ! రమ్ము. కాళికాలయముకడకుంజని దేవిని ప్రార్థించి రఘువీరులఁ దిలకింతము. (ఆలయముచెంత కేగెదరు)

(ముకుళితహస్తుడై నిలచి)

ఉ. అమ్మ! భవత్పదాబ్జముల ♦ నర్చనజేసెదనమ్మ! శాంకరీ!
సమ్మతిజిత్తపద్మమున ♦ సన్నుతి నేనొనరింతు, బత్తిడెం
దమ్మునగాంచి సత్వరగ ♦ దర్శనమిమ్మొకసారి నాకు మా
యమ్మరో! మ్రొక్కుచుంటి నిక ♦ నాలసముందగఁజేయకమ్మరో!

జగజ్జననీ ! త్రిపురసుందరీ ! పాతాళలంకేశ్వరీ !

గీ. లంకవాసులజంపిసం ♦ గ్రామమందు
పానకమురీతిరక్తంబు ♦ పరమసాధ్వి !
గ్రోలఁగాఁజేతునియాన ♦ జాలమేల ?
నాకుదర్శనమొసఁగుము ♦ లో నని !

కాళి—ఓయీ ! వాతజాతా ! నీభక్తికెంతయుసంతసించితిని. రామదూతా ! రాముకార్యార్థివైవచ్చితివని నేనెఱుఁగుదును. ఖరకిరవంశజులగు రామసౌమిత్రులిరువ్రుసుమాయపాడిచే తనువెఱుంగకుండ విపేటికయందుమళయనించియుండిరి. ఇదెకనుఁగొనుము.

ఆంజ—(చూచి) తల్లీ ! చూచితిని. సంతసించితిని. నిదయచేధన్యుఁడనైతి. కృతార్థుఁడనైతి. మహానందభరితుఁడనైతి.

[ప్రవేశము: కొందరురాక్షసులు.] [క్రోధముగ]

సీ. పట్టుడికొట్టుడీయిపుడు ♦ పాపమటంచనిసెంచకాళ్ళలోకట్టుడికోతివాని, యిదె ♦ కాల్చుడి నంజుడుమంచిదారి ! వేమట్టుడివేసిచంపుడికి ♦ ముక్కుడివిగి గడునాహసంబునన్
బొట్టనుజీల్చిప్రేవులను ♦ ! బొందులుగామెసదాల్చుడి దఱుఁగ.

ఓరీ ! వనచరాధమా! ఇంకెందుబోయెదవు? మాచేఁజిక్కితివి, నిన్నిదేఖండించి వండించి దండిగల తిండి తినెదము.

(ఆంజనేయునిచుట్టును మూగెదరు)

ఆంజ—ఓరీ ! నిశాచరాధములారా !

చం. గతిఁగనలేక నిచ్చటికి ♦ కయ్యముసేయగవచ్చినారు, మీ
మతిచెడిపోయెనో యమిత ♦ మాంద్యముబుద్ధికి యెక్కియుండెనో
హితవుగసాగిపొండి మరి ♦ యీర్ష్యనుబూనకి, యుద్ధమందు మా
తుతి ! మిముఁబట్టిచంపుటలు ♦ రూఢియటంచని యెంచి సత్వరన్.

రాక్ష—ఓరీ ! పిరికికోతీ ! చెట్లనుండి దుముకుచు కోతికొమ్మచ్చులాడుట లనుకొంటివా ? నిన్నిదే, చీల్చెదము చూడుము.

(కత్తులఁ ద్రిప్పుచును. ఆంజనేయుఁడు వాలముతో కొట్టి యుధర పడవేయును.)

ఆంజ—తల్లీ! శాంభవీ! యీరాక్షసుల వధించితిని. వీండ్ర రక్తము తనివిదీరఁ ద్రాగుము. ఇంకను మిగిలిన రక్కసిరేడ కొడుకులఁ జీవములఁగూడ నర్పించెదను.

కాళి—మారుతీ! సంతసించితిని.

ఆంజ—అమ్మా! శాంభవీ! శెలవొసఁగుము. రామ సౌమిత్రులు జాగ్రత.


కాళి—మంచిది పోయిరమ్ము. (తలుపులు మూతపడును)

ఆంజ—అమ్మా! కోర్డడి! నీ విచ్చటనే యుండుము.

కోర్డ—మంచిది. మారుతీ! విజయుండవై రమ్ము.

ఆంజ—అంతయు, శ్రీరామ మంత్రబలమే? (నిష్క్రమింతురు.)

(యవనిక జారును.)



తృతీయాంకము—మైరావణుని యాస్థానము.



[ప్రవేశము: మైరావణుఁడు, మేఘనాథుఁడు, భైరవముఖుఁడు, ఘటికుఁడు, సుచరిత్రుఁడు.]

మేఘ—దేవా! ఏమని విన్నవింతును? లంకలోని రక్కసుల చాలమందిని నా మునసలికోతి తన పొట్టను బెట్టుకొనియె. నేఁటితో రక్కసులు నామావశిష్టులగుట నిక్కువము.

మైరా—ఏమేమి! ఒక్కకోతిచే రక్కసులు చాలమంది నశించిరా?

భైర—నశించిరని వచింపనేల? వానికిఁజడిసి ప్రాణములఁ గాపాడుకొన గుట్టకొకఁడు. పుట్టకొకఁడు. పలాయితులైరి.

మైరా—అటులనా? మంత్రులారా! మీరెల్లరు వేగంబఁజని కొంత రక్కసిమూకం గూర్చుకొని యామర్కటుని మాపుమాపి రండు. నావిజయవార్తలు దెలుప, కొందఱినియోగింపుఁడు.

ఘటి—చిత్తము.

మైరా — ఇంక జాగొనరింపక, శీఘ్రముగఁ బొండు.

సుచ — దేవా! వానిం బరిమార్చ మా కసాధ్యంబయిన నేమి:—

మైరా — ఓరీ! పిరికిపందా! ఎల్లప్పుడును వినలేదే "తిండికి తిమ్మ రాజు పనికి పోతురాజు" అనునట్లేప్పుడు నపజయంబులే పల్కె దవు. మీ కసాధ్యంబైన, నేనే రణమున వానిని మరణమొన రించెద. ఇంకఁ బొండు. జాగుసేయకుఁడు.

మంత్రు — చిత్తము. (నిష్క్రమింతురు.) యవనికజారును.)

[తృతీయ రంగము — మైరావణుని నగరు.]

[స్వ] ఔరా! ఏమి యీ విపరీతము? ఎట్టి బలపరాక్రమశా లినని నిశాచరుఁడన, యీ వానరునిచేత హతుఁడగుచుంటిగదా? నేఁడు యుద్ధమున కరిగిన సచివుల గతు లెట్లు జరిగినన్నవో యెఱుంగఁజాల. ఇంకను రణరంగమునుండి విజయముఁ దెల్ప నియోగించిన దూత రాఁడయ్యె కారణ మేమై యుండునో? దూతనుఁ బంపుట మఱచియుండిరా?

[ప్రవేశము: సురాంతకుఁడు.]

దేవా! రక్షింపుము! రక్షింపుము!!

మైరా — ఓరీ! నీ వెవ్వఁడవు? యా త్రుఁడ వైరక్షింపుమని వేడుచుంటివి?

సురాం — అయ్యా! నేను మంత్రిచతుష్టయముచే యుద్ధవార్త తెలియఁ గింప నియోగించిన దూతను.

మైరా — మంచిది. యుద్ధవార్తలేమి? మనసేనకు విజయమేగదా?

సురాం — దేవా! చిత్తగించుఁడు. మేఘనాథుండు నాల్గులక్షల సైన్యంబును గూర్చుకొని యాత్రముక్కడిమర్కటు నిందాక నామె అంత నా మర్కటుండు నాహవంబున కోహటించక మన సైన్యంబుపై కురికె.

మైరా — తరువాత?

సురాం—తరువాత మన సైన్యంబు లనేక విధంబుల నా వనచరుని నొప్పింపఁగడంగెఁ. అంత నాతఁడు ప్రళయకాలానలుఁడోయనునట్లు మండిపడుచు తన వాలంబుం బెంచి రక్కసుల నిక్కుల క్రుక్కడంచె. అంత నామేఘనాథుండారుల సాయంబులే కుండఁగనే కోపోద్దీపితుండై దండతాడిత మహోరగంబు కరణి మండిపడుచు కదనంబుసేయ సమకట్టి తన వాలంబుచే నొక్కనిముసమున మేఘనాథునింగూడఁ బరిమార్చె.

మైరా—మేఘనాథునింగూడ చంపెనా? పిమ్మట?

సురాం—అంత భైరవముఖుఁడు మరల కొంత సైన్యంబుం సమకూర్చుకొని యామర్కటునిం గదిసి ముసల ముద్గర భిండివాల కరవాలంబుల నొక్కుమ్మడి సందులేకగుప్పించ నంతనామర్కటీఁడు మారణసమయ శంకర కరణి మండిపడి శరీరంబుం బెంచి రక్కసి మూకల నెల్లతన వాలంబుచే నేలంగూల్చి ఓరీ! నిశాచరాధములారా! ఇంకనెందేఁగఁగలరు? నాచేఁజిక్కితిరి మిమ్మెల్లర నేఁడు పురమున కాదిశక్తియగు కాళికాదేవికి బలి నొసఁగకున్న నేనాంజనేయుండనా? యనితన వాలంబుం బెంచి రక్కసులగుట్టలుగుట్టలుగా వాలంబునం జుట్టి నేలంబడంగొట్టె:—

మైరా—సురాంతకా! ఏమీవింత? పదంపడి?

సురాం—అంతఘటికాసురుండరుదెంచి ధైర్యస్థైర్యంబున రణతలంబున నిల్చి యనేక బాణపరంపరలతని పైఁగురిపించె వాటి నెల్ల నామర్కటుఁడు మధ్యనేమటుమాయ మొనరించుచుండ మధ్యందిన మార్తాండుని భాతి మండిపడుచు "ఓరీ! పరిపంథీ! ఇంకెందుఁబోఁగలవు? నీవు మాంత్రికునివలె నాశరకాండంబులుహరించుచుంటివి. ఇదే ముష్టియుద్ధంబునకు రమ్ము" అనియాతని పైఁగదియ నాతఁడును యుద్ధమునకై సిద్ధముగనుంటినని పోరొనర్చి ముష్టిఘాతంబుచే, మూల్గకుండ్ర బాణములువారించె. పిమ్మట సైన్యంబు నెల్లతన వాలంబుచే మత్స్యంబులం బట్టు వలచందంబున నొక్కసారి సైన్యమంతయు నావరించునట్లు వేసి అందొక్కని

నైనలేవకుండగ ! నట్లున్నవానినట్లనే సంహరించె.

మైరా—అన్నన్నా ! ఏంతదారుణము ? ఆపైని ?

సురాం—అంతసుచరిత్రుండు సైన్యసమేతుండై రణతలంబునకుంజొచ్చిద్వాదశాదిత్యులరీతి తేజమెసంగ తనక్రోధాగ్నిప్రజ్వరిల్లంజేసి లెక్కకమిక్కుటంబులగు సాయకంబులరాక్షసునిపైన ర్షంబురీతింగురిపించె.

మైరా—పిమ్మట ?

సురాం—పిమ్మట నావనచరుండు మిన్నుముట్టదనదివ్యతరభీకరాకారంబుఁజూపి మేఘగర్జితనాదంబొనర్చుచు సైన్యంబుపైఁబడి "ఈమారుతి చండశాసనుండనియు వైరిజనాగణ్యుండనియు ఎఱుంగరా" యనుచు సదమదమొనర్చె. శతాంగంబులచక్రంబులైన గననీకమట్టుమాయమొనర్చె. ఘోటకంబులగీటడంచె నేనుంగులపీనుంగులంజేసె అంతసుచరిత్రుండదురుగుండెయు పిరికికండయులేక నాతనిందగదిసి "ఓరీ ! మర్కటాధమా ! నీవుమున్నీటమునింగినను గుహాంతరంబులం డాగినను మహారణ్యంబులనక్కిననుజిచ్చెరజొచ్చినను ప్రాణంబులతోవిడుచుటకల్ల" యనుచు జమునిచందంబున వానిపైకురికి సమరమొనర్చుచుండె:—

మైరా—మంచిది. ఆహా ! యేమివానియుక్కు ? పిమ్మట ?

సురాం—పిమ్మటసుచరిత్రుఁడెంతబాహుబలము జూపినను వానిమ్రోలనది తృణప్రాయమై జెలంగుచుండె. ఎట్టకేలకునావానరుని సితసాయకంబులచే వక్షంబు నాటనేయనె క్కుడు వక్షంబున రుధిరస్రావంబుచే వైరిమహితమ్మండిపడి "ఓరీ ! నిశాచరాధమా ! నిన్నిదేనావాలపాశంబుచే బంధీకృతునింజెసి నేలంబడంగొట్టి నీయుస ండీయకున్న నేరామదూతనా"య నియట్లొనర్చె:—

మైరా—ఔరా ంతసాహసవంతుఁడు ?

సురాం—దేవా! సాహసవంతుండనిఁబల్కనేల? వానిమ్రోలనెట్టివీరవిక్రమశాలియైనను మనఁజాలఁడని నిక్కముగ నొక్కివక్కాణింపఁగలను.

మైరా—సురాంతకా ! హతశేషులగు రక్కసులెందుండిరి ?

సురాం-ఎందుండిరననేల ? ఇట్టిలాతలంబెల్ల బీనుంగుపెంటలగుటచే మిగులభీతిగల్గియు. చిత్తంబునకుగల్గినతత్తరపాటు శాంతినొందించుకనుందమన్న యావనచరునిపిడుగులంబోలిన పెడబొబ్బలకే కొందరు ప్రాణంబులువిడచిరి మఱికొందరు తెన్నుగానక ప్రాణములగటించుకొన కిరింబులంగలఖడ్గంబులం బారవైచి న్కెందెందో చనిరి.

మైరా—హా ! మంత్రులారా ! నేటితో మీరెల్లరు మడిసితిరా ?

సురాం-రాక్షసేశ్వరా ! మంత్రులని యేల వక్కాణించెదరు ? అంతకంతకు వానిరణంబు దారుణంబై దానవుల భస్మమొనర్చుచున్నయది. బాణంబులు, ధనువులు, ఖడ్గంబులు, రథ గజాశ్వాది వాహనంబులెల్ల అవియివి యననేల ? సర్వము భగ్నంబు లగుచున్నయవి. దేవరవారికి జాగుసేడి సమరసన్నాహంలై యుక్కుదక్కియున్న సైన్యంబులకెల్ల ధైర్యసాహసముల గరపి దేవరవారును రణతలంబునకుం జనవేడెద.

మైరా=సురాంతకా ! నే నిదే యుద్ధంబునకు సన్నద్ధుండనై వచ్చుచుంటిని. నీవేగి మన బలంబులనెల్ల సమకూర్చుము. ఆయుధంబుల నాయత్తపరచుము.

సురా=చిత్తము. (నిష్క్రమించును.)

మైరా=[స్వ] ఔరా! ఏమీకాలమహిమ ? ఒక్క వానరునిచే నెందరెందరు మడిసిరి ! ఇంకముందు నెట్లు జరుగనున్నదో గదా?


[యవనికజారును.]





శ్రీ.

మారుతి మైరావణ సంగ్రామము.



చతుర్థాంకము.

ప్రథమరంగము — కాళికాలయము.



[ప్రవేశము: ఆంజనేయుడు.]

(స్వ) రక్కసి రండకొడుకుల నెల్ల భూమి యీనవోయన గిరుంగుపొట్టలుబట్టుగొనట్టి భూత ప్రేత పిశాచ ఢాకిని శాకిని బ్రహ్మ రాక్షస భేతాళాది గ్రహంబుల కుదికిపట్టుగను కాకఘూకాది జంతు జాలంబుల కానందంబుగను జూచువారి కెల్లరకు గుండెలు లదరి పోవునట్లుగాను చెండాడితిని నా వచనమున కెంతయు నీ యాశ్వ ర్యానందించియుందును. ఈతల్లి యీ మాత్రమున కే సంతసిల్లునా? మైరావణుని క్షిప్రానంతరముగాని యీమె తృప్తినొందజాలదు. అంబా! త్రిపురసుందరీ! రామసౌమిత్రులు భద్రముగ నుండిరా?

(అంత తలుపులు తెరువబడును)

కాళి — మారుతీ? నీ సాహసమున కెంతయు, మెచ్చితిని. రామ సౌమిత్రులు సుఖముగనే పేటికయందే శయనించి యుండిరి.

ఆంజ — తల్లీ నేనిక మైరావణుని సంహరించ వేగెదను నే మరలి వచ్చువరకు నీవీ రఘువీరుల దోర్దండిని భద్రముగనుంచి నాకర్పించవలయు లేకున్న నీప్రాణములు నీకుదక్కవు.

కాళి — మారుతీ! వీరిని భద్రముగ నీయాజ్ఞప్రకారముగ గాపాడెదను నీవు పొమ్ము.

ఆంజ — తల్లీ! ఇంక నాకు శలవొసంగుము

కాళి=మంచిది. [తలుపులు మూయబడును]
అంజ=నిష్క్రమించును.

[యవనిక జారును.]

ద్వితీయరంగము—మతంగినగరు.

[ప్రవేశము: మైరావణుఁడు, మతంగి ఆసీనులై]
మతం=నాథా! నామనవి వినరుగదా ?
సీ. రామసౌమిత్రుల ♦ రహిమతోఁ గొనివచ్చి
దేవికి బలియిచ్చి ♦ దేఁనిజంబ
టనునది, వంశనా ♦ శన హేతువయ్యెనుఁ
దగదిట్టికార్యంబు ♦ దలఁపవలదు
దశకంఠుఁ డానాఁడు ♦ ధరణిజాతను దెచ్చి
యనుభవించినది మీ ♦ రరయుడింక
నట్టులే మనకింక ♦ చెట్టపాటొనఁగూడె
దలచుడిమదిలోన ♦ ధర్మమూని
గీ. రావణునివాక్యములవిని ♦ భావమందు
పరులకిటు హానిఁజేయుట ♦ బాడియౌనె ?
హా! మనోనాథ! కృపయుంచి! యాదరించి!
పోరుచాలించు నాదు మొ ♦ రాలకించు.

నాథా! ఇందరు వీరభట నికాయంబుల నెన్ని రథధ్వజ తురగ పదాతులను నాశమొందించిరి ? ఇంకమీాదనైనను మీారు రణతలంబునఁ బగతునిం గెలిచి విజయమందఁజాలరు. నామనవి వినుఁడు.
మైరా=ఛీ! అమంగళము లాడకుము. రామలక్ష్మణులఁ దెచ్చు సమయమందు సైతమిట్లే పల్కితివి. అపుడు విజయుండనైతినే! నేఁడుమాత్రము విజయలక్ష్మి లాలితుండఁగానా ? నీవు గనుచుండఁగనే రామసౌమిత్రులతో నా కోతినిఁ గూడ కాళికకు బలియొసంగి వచ్చెదఁ జూడుము.

మతం—నాథా! మనవిచిత్తగింపుఁడు. మీరీకార్యమున కేగితి రేనితప్పకముప్పు చేకూరును.

మైరా—దేవీ! నేనికార్యముఁదీర్చకున్నఁ బురుషసింహుఁడనా?

ఉ. రాముని లక్ష్మణుఁ, దనుజ ♦ రాజుల నెల్లరఁ జంపినట్టియా
భీమబలుండు మారుతిని ♦ భీషణుఁ డంగఁగ జేతు, మన్మనో
తామసమావహిల్లనిది ♦ దప్పక కాళికా సంగుమఁ బలిక్
నీమనమందు నమ్ముమిక ♦ నిక్కమటంచిది ప్రాణనాయికా!

నేనిఁకఁబోయి! యానీచాత్ములముగ్గురనాకత్తిచేకుత్తుకలుత్తరించి విజయమంది వచ్చెద ఇంకతడయరాదు పోయెద.

[నిష్క్రమించును]

మతం—అయ్యో! ఇంక తెరువెయ్యది?

సీ. వినఁడాయె నాకాంతుఁ ♦ డనడాయె నఘమని
తనమాట నెగ్గించు ♦ కొనఁదలంచి
హరివంశజులఁ బట్టె ♦ హరియింపసమకట్టె
పటురోషము వహించి ♦ పరుగు వెట్టె
మనుదారి యేదింక ♦ దనుజేశ్వరునకింక
ఘనుఁడు రామునిపైని ♦ కత్తిఁబూని
జీవించఁగల్గునా? ♦ భావించ నెదలోన
నేవిధంబుగ నెంచి ♦ యేగినాఁడొ?

గీ. తరణికులజాత! దేవతా ♦ ధ్యాత నేత!
దీనమందార! మానిసు ♦ ధీవిహార!
భక్తజనపోష! దానవ ♦ ప్రకరశోష!
జలజదళనేత్ర! నన్ బ్రోవు ♦ సచ్చరిత్ర!

అయ్యో! దైవమా! నేనేమి సేయుదాన? నానాథునకు నేఁటితో జీవితము సరిపోవుటచేతనే యిట్టిబెట్టిదంపుకార్యమునకు సాహసించినవాఁడు. ఆ రఘురామున కపకారమొనర్ప నెంచిన వారి

లోకమునకుఁ బంపించిరా ? హా ? దైవమా ! (మూర్ఛిల్లును)
(యవనిక జారును.)



తృతీయరంగము:- యుద్ధభూమి



[ప్రవేశము: మైరావణుఁడు, ఆంజనేయుఁడు]

ఆంజ—

ఉ. ఓరి దురాత్మ! దానవజ! ♦ దానవకులపాంసన! దారిమధ్యమా
చోరికఖండ! తస్కరుఁడ! ♦ దాపిరితాశన! దారితుచ్ఛుఁడా
ఘోరరణస్థలంబునను ♦ కుంఠితవృత్తినివచ్చిపోరితౌ
నీరులరామలక్ష్మణులఁ ♦ దెచ్చినలాభముపొందెదౌ బళా !

ఓరీదుర్మతీ ! రాజద్రోహీ ! మాయవేషములఁ బన్ని వోఁగువలె తికోటలోనికిఁ బ్రవేశించి మమ్ముచేమైమరపించి రామలక్ష్మణుల నపహరించుట మానుగాదిమి ? నిచాత్మా !

మైరా—ఖలమతీ ! కోతీ !

చం. పటుతరమైనవరుసలి ♦ పాలకుఁగల్పియు నయ్యబోయు నా
వసవసముంతఁజాస్థియు ♦ నాకుమనంటివి మూర్ఖచిత్తుఁడా !
మఱిగనోనర్తసీకవన ♦ మార్గమునందిసుమోంతలోన నం
బసఁగలనీకుఁడించుమరి ♦ బాహుబలుండను చాత్మనెంచగాన్

ఓరీ ! వనచరాధమా ! బక్కరక్కసులఁ జంపితినని నిక్కుచుంటివా ? నినిక్కులఁ ద్రుక్కఁజేతుఁ జూడుము. అడవులందుగల యాకలములు మెక్కుచు చెట్లపై నెక్కి కోతికొమ్మచ్చులాడుకొనక కదనంబునకుంగదలివచ్చితివా ? రమ్ము, నీయాపుమాపెద యుద్ధమున. (యుద్ధముసేయు)

ఆంజ—(శోకంతోకోట్టి క్రిందపడవైచి) [స్వ] ఈ రక్కసిముండ కొడుకు చచ్చినాఁడు. నేనింక రామ సౌమిత్రులఁ గైకొని చనియెద.

మైరా—(లేచి)

గీ. పారిపోకుమీ చోరుఁడ! ♦ పరువుగాదు
కదనమందున కాల్ద్రివ్వి ♦ కదలకుండఁ
బోరుసల్పి జయంబంది ♦ పొమ్ము చోర!
పిప్పిగంతులుమాను నీ ♦ బిండిఁజేతు.

ఆంజ—ఓరీ! క్రిమ్మరీ! మైరావణా!

ఉ. సంగరరంగ వాఁడరివి ♦ శౌర్యపరాక్రమ ముల్లసిల్లగా
బొంకవారంగఁజేయఁదగు ♦ పొల్లులఁగూసిన యౌభవేమి? పొ
మ్మంగభవారియైన హరి ♦ యైన పితామహుఁడైనఁగాని నే
డంగగఁజేతు, బాహుబల ♦ దర్పమునన్మరి నోరుమూయరా.

ఛీ! దురాత్మా! నీమోముఁజూడవచ్చునా? రక్కసికులంబునకెల్ల మహనీచుఁడవని పేరొందిన ఖలుండవు. ఓరీ! నీచాత్మా! నిన్నింకవిడుటకల్ల. నావాలపాశముచే నిన్ను దేబంధీకృతునిగఁజేసి నీరూపుమాపెదఁజూడుము.

మైరా—ఏమేమి? నోటికివచ్చిన ట్లెల్లఁ బేలెదవా?

మ. తులువా! పాతకి! దుష్టమానస! ఖలా! ♦ దుర్మార్గ! నిన్నాజిలో
బలుదర్పంబున బట్టిఁజీల్తునురిమున్ ♦ భంజింతు నీవాలమున్
దల్రదెల్లింతు నిదోగనుఁగొనర ♦ యీ దైత్యేశ్వరుల్ మెచ్చ!
బలవా చచ్చితివే నిజంబవిపుడే ♦ నమ్ముఘ్నిలంబనన్

(గ్రుద్దును)

ఆంజ—రామరామరామ రా...... (క్రిందపడును)

మైరా—(సమీపించి) పాపమీకోతిని చంపితినిగదా? ఏమీనామూర్ఖబుద్ధి? ఎంతపాపమార్జించితిని? నోరులేని జీవమునుహత మొనర్చితినే? ఈమైరావణుఁడు కదనమందు నీతి లేక కోతిని ద్రుంచినాడని లోకులెల్లరు తెలిసికొనఁజూచెదరుగాఁబోలు? ఐన నేమిలే? ఇప్పుడీవానరునిఁ గొనిచని దహనమొనరించునట్లు ఆజ్ఞాపించెద.

ఆంజ—(లేచికోపముతో)

శా. ఓరీ ! మాయలమారి ! రావణుఁడ ! గ ర్వోద్రేకముప్పొంగఁగదు
ర్వారక్రోధముబూనిముజ్జగములం బాధించునీపైని స
త్కారుణ్యంబిసుమంత లేకశిరముల్ ఖండింతుజమ్మా ఘుమా
ఘారంబెల్లనడంతు హర్షమున దై వ్వాల్ దేల్తుభూతంబులన్

(అనివాలంబు చేకొట్టును)

మైరా—(క్రిందపడును)

ఆంజ—(స్వ) వీడుమాటిమాటికిమనుచున్నవాఁడు మడియఁడయ్యెకారణమేమైయుండనోపు ? వీడు లేవకమున్నె కాళికకడకుంజనివీని వృత్తాంతంబెఱింగివచ్చెదగాక. (నిష్క్రమించును)

[యవనికజారును]

తురీయరంగము—కాళికాలయము

[ప్రవేశము:ఆంజనేయుఁడు ముకుళితహస్తుఁడై]

ఉ. "అమ్మ ! భవత్పదాబ్జముల" (అనుపద్యముఁజదువును. కాళికాదేవితల్పులు తెరువఁబడును)

అమ్మా ! త్రిపురసుందరీ ! మైరావణునినేనెన్నిమారులుకదః మందుఁబడఁగొట్టినను లేచి మరలమరలయుద్ధంబునకుసన్నద్ధుఁడగుచున్నవాఁడు. కారణమే నెఱుంగజాల. వానిమర్మమెల్ల నాకుంజెప్పుము. లేకున్న నీప్రాణములునీకుదక్కవు. శీఘ్రముగసత్యముఁదెల్పుము.

కాళి—రామదూతా ! శాంతించుము. శాంతించుము. అన్నా ! మారుతీ ! నేనేమిసేయుదును ? వీఁడా నలువచేత ఘోరమైన వరంబుల బడసియుంటమి వైరులచే హతుఁడు కాఁజాలఁడు. ఐన నొకయుపాయముఁ జెప్పెదవినుము. నీవట్లొనర్చిన వాఁడు నీచే మడియఁగలఁడు "ఉదయపర్వతంబునకు ముప్పది యోజనంబుల దూరమున నొకపర్వతంబుగలదు. అనగము వేయి శిఖరములచే నలరారుచుండును. దానియందనేక మధుపము

లు నివసించియుండును. నీవీ విధంబుగని మఱికొంత దవ్వరిగితివేని యచ్చట ఋషిసంఖ్యచే నొప్పు సుందర మందిరంబులు గననగును. ఆగృహంబులం దేదు తేంట్లు సదా వాసముఁ జేయుచుండును. నీవా తుమ్మెదలఁ బట్టితెచ్చి, పాతాళ లంకేశ్వరునితోఁ బోరొనర్చి వానిఁ గూల్చి యా శవముపై నా తుమ్మెదలం దిమ్మనఁ గొట్టితివేని వాడు మృతుండు కాఁగలఁడు" అప్పుడు నీవేగి సప్తసముద్రమ్ముల గ్రుంకిడి వాని శవమును దిలకించిన మఱుడివాఁడు లేచి రాఁజాలడు. నీవిట్లొనర్చిన వానిం జయించెదవు. వాడిట్టి గురుతరవరశాలి గాన నీవీ కార్యంబు సత్వరంబ జేయుము. లేకున్న నీచే మఱియు వాఁడు కాడని యెరుంగుము. (వెంటనే తల్పులు మూతపడును.)

ఆంజ—[స్వ] అన్నన్నా ! ఎట్టి కట్టడికాల మాసన్నమైనది ? ఐననేమి లే. దేవి యాజ్ఞానుసారము మరల నారావణుని మూర్ఛనొందించి నావాలంబుచే బందీకృతునిగఁ జేసి నా దుర్గముల కడకుంజని యా మధుపములఁ బట్టితెచ్చి మున్నీ మాయకాని జంపి పిమ్మట నాతుమ్మెదలఁ బ్రాణవాయువులఁ దీసెదఁగాక. యింక జాగొనరించరాదు. (నిష్క్రమించును.)

యవనికజారును.



పంచమరంగము—యుద్ధభూమి.

[ప్రవేశము: మైరావణుఁడు (పడియుండి) ఆంజనేయులు.]

ఆంజ=[స్వ] పిడింకను మూర్ఛిల్లియే యున్నవాఁడు. ఆలసింపక వీని నావాలఁబుచేఁ గట్టి యా భూధరంబులపై నిడ్చుచుఁ బోయి యా తుమ్మెదలఁ బట్టి వీని ప్రాణములఁ దీసెదగాక. నేనింక యాలసించరాదు. వీడు మూర్ఛదేరిన మరల ఘోరరణంబు జరుగఁగలదు. అట్లుజరిగినచో సూర్యోదయంబగు. నాకార్య

మెల్ల విఘ్నమగును. ఇంక నెక్క యామంబు జరిగిన యరుణోదయంబు కాఁగలదు. ఇంక భావి కార్యమునకు సాహసించెద, (వాలముచే రావణుని బందీకృతుఁగఁజేసి)

గీ. వెలుగు జేడాకసంబున । వెడలకుండు
కాలమందున, వీని సం । గరమునందు
ద్రుంచి కార్యంబు దీర్చుకొం । దుచితముగ
జాలమిట సల్పకేగెద । సత్వరముగ.

[యవనిక జారును.]





శ్రీ.

మారుతి మైరావణ సంగ్రామము.



పంచమాంకము.

ప్రథమరంగము—పర్వతగుహాలవరుస.



[ప్రవేశము: ఆంజనేయుఁడు, మైరావణునిబంధించి యీడ్చుచుండును.]

మైరా—

సీ. కాలగుట్టలమీఁదు ♦ గా లాగునంతనే
మేనఁ బ్రాణముఁబోయె ♦ వానరేంద్ర!
కట్టికంపలు ముండ్లు ♦ కాయంబునకునాటి
గీచుకొనఁగసాగె ♦ కీశచంద్ర!
ఎముకలెల్లఁ బుటబు ♦ టమ్మనుచు విరిగెనన్
గరుణించివీడుమా ♦ తరుచరేంద్ర!
రక్తప్రవాహంబు ♦ ప్రసరణంబయ్యె
కనుమయ్య! నీవిదే ♦ కపికులేంద్ర!
గీ. గర్వమున నిట్టికార్యంబు ♦ నిర్వహింతు
నంచు, నాదశకంఠున ♦ కభయ మొసఁగి
నంత, నీచేతకష్టంబు ♦ లలముకొనియె
ప్రేమజూపి రక్షింపుమో ♦ రామదూత!

అయ్యో! వాతజాతా నాజీవితకాలమంతయు సద్బుద్ధి గలిగి యిట్టి ఘోరకృత్యంబు లాచరించక దేవబ్రాహ్మణ పూజలొనర్చుచు నీయాజ్ఞమీఱక మెలంగెద. నన్నుఁ గరుణించి వీడుమా! రామసామి

త్రుల నీయాజ్ఞీన మొనర్చెద. అన్నా! నామనవి వినవా? నా లంక యంతయు నీకుఁ బట్టముఁగట్టెద-కేల్మోగిడ్చెద-నన్ను విడుము-రక్షించుము-ప్రాణదాన మొసంగుము-నావంశము నిల్పుము.

ఆంజ—ఓరీ దుర్మతీ! నంగవలె జేరి రామసౌమిత్రుల దొంగిలించుట యనుకొంటివా? ఇంక నిన్నుఁ బ్రాణములతో విడుతు ననిఁ దలంచవలదు. ఎంత వినయవిధేయతగ బ్రాతిమాలుచుంటివిరా? పిశితాశనా! నీమొఱఁజాలి వహింపరాదు. (తన్నును)

మైరా—(మూర్ఛిల్లును)

ఆంజ—ఈ గుహాలయందే మనుష్యులుండెనని కాళికాంబ యానతిచ్చినది. వానింబట్టి దేవి యాజ్ఞానుసారముగ వీనిపైఁగొట్టి ప్రాణమపహరింతునుఁగాక. (తుమ్మెదలఁబట్టి రావణునిపైఁ గొట్టును. రావణుడు చచ్చినట్లు పడియుండును.)

ఆంజ—వీడీ తుమ్మెదల ప్రేటుచేఁ బ్రాణంబులు విడినాఁడు. దేవి చెప్పిన చొప్పున సంద్రంబున స్నాతుండనైవచ్చి వీనిందిలకించి విని కళేబరమును దేవిమ్రోల నిడెదగాక. (నిష్క్రమించును)

యవనిక జారును.

ద్వితీయరంగము—కాళికాలయము.

[ప్రవేశము: ఆంజనేయుఁడు, మైరావణుఁడు] (పడియుండి)

ఆంజ—ఉ. అమ్మ భవత్పదాబ్జముల" అను పద్యముఁ జదువును. [అంత కాళికాలయము తల్పులు తెరువఁబడును] తల్లీ! నీ కరుణాకటాక్ష వీక్షణముచే నీ దుష్కటమగు కార్యము గట్టువట్టినది త్రిపురసుందరీ! ఇప్పటి కీలంకవాసులగు రక్కసుల లెక్కకు మిక్కుటముగ బలియిచ్చియుంటిని. మరియు ఈ లంకాధీశ్వరుండగు రావణునిఁగూడ నిమ్మహిం గూలవేసితిని. దేవీ! ఇంక నీ యభీష్టముఁదీర వీనింగూడ నాహారముగ గ్రహించుము.

కాళి—హనుమంతా! నీవీరకార్యమున కెంతయు సంతసించితిని నీకె
ద్దియేని వలసిన వరములఁగోరుము బడయఁగలవు.

ఆంజ—లోకజననీ! నీదయారసంబువే నా యభీష్టంబెల్లప్పుడును
నెరవేరుగాదు ఇపుడు రామసౌమిత్రులు దయచేనొసంగిన గైకొ
ని చనెడి కలిగించిన మావానరసేన యంతయు సూర్యోద
యంబుగాంచి ప్రాణములఁ గాయుదురు అట్లైన నేనచ్చో
టికి జనిన ప్రయోజనము లేదు. మఱియు నాశ్రమయంతయు
నిరర్థకంబగును గావున రామసౌమిత్రులఁ గొని చన శలవొ
సంగవేడుచుంటిని.

కాళి—ఆంజనేయా! ఇనకులోత్తములగు రామసౌమిత్రులు నాస
న్నిధానే పేటికయందు బంధించియున్నారు. వీరలింకను మై
కముచే మునిచియే యుండిరి భానుకిరణజ్వాలవేడి సోకి
న తప్ప మైకము వదలదు గావున నీవీపేటికతో
సహాకొని చనుము.

ఆంజ—తల్లీ! మహాప్రసాదము. [లోపలకు జని పెట్టెఁ దెచ్చును
తలుపులుమూతపడును) ఇప్పటికి నామానసము స్వస్థానముఁ
జేరినది ఈలంకయందు గల రక్కసుల ద్రుంచివైచితిని. ఇఁక
మీఁద నాకెదిరింపఁగల బలశాలు లెవ్వరుండిరి? ఎవ్వరును
లేరు అందరు చచ్చిరిగదా! ఇఁక నేమియు భీతి లేదు. మరచి
తిని పినపిత్రమ బలాఢ్యుఁడగు నాముద్దులపట్టి మత్స్యవల్ల
భుఁగలఁడు వానిని నాశీర్వదించి దోర్దండి శలవుగైకొని
పోయెదఁ గాక [పెట్టె నెత్తిననిడుకొని] రామ రామ రామ
సీతారామ రామ:— [నిష్క్రమించును]

యవనికజారును



తృతీయరంగము—లంకలో నొక భాగము.



[ప్రవేశము: ఆంజనేయుఁడు, దోర్దండి, మత్స్యవల్లభుఁడు.]

మత్స్య—జనకా! నమస్కారము
అంజ—తనయా! ఆయుష్మంతుఁడవై రాజ్యపాలన మొనర్చెదవుగాక
మత్స్య—తండ్రీ! నీకార్యంబు సాంగంబుగ నెరవేరినదిగదా?
అంజ—పుత్రకా! నీయట్టి పుత్రులుగల్గు తండ్రులకొదవని కోరిక గల్గునా? అమ్మా! దోర్దండీ! నీసాయముచేతనే యింతలంక జయించినాడను నీకిదే వందనము సమర్పించెదను పుత్రికా!

గీ. లంక కధిపతినైయుండు ♦ [illegible]
తనయునకు యువరాజ్య ♦ [illegible]
[illegible] ♦ [illegible]
సుఖముగానుండు [illegible] ♦ [illegible]

మత్స్య-తండ్రీ! మీయాజ్ఞ మీరుదునా?
అంజ—అమ్మా! దోర్దండీ! ఇతఁడు [illegible] మగఁడా!
దోర్దండి—ఆర్యా! [illegible] నా? [illegible] నాయదృష్టము
అంజ—పుత్రికా! నేఁడే పట్టము [illegible] కాలము [illegible]. [illegible] సమాసన్నమగుచున్నది. ఇంకఁ [illegible].
మత్స్య=చిత్తము.
అంజ—మరిచితిని తనయా! మత్స్యవల్లభా! నాయాజ్ఞ మీరి జరిగించిన పితృద్రోహ మొనరించినవాఁడవగుదువు. మఱియు నీవీ దప్పి నీవీరాజ్యపరిపాలనం బొనర్చితివేని యినకులోత్తము డగు జానకీరాముల కపకార మొనర్చిన తద్దోషము. ఇంతియుఁ కృతఘ్నుఁడవై ధర్మముఁదప్పకజరించవలయుచు యిదినాయాన నీయాన సర్వశక్తియుతుండగు సర్వేశ్వరునియాన.
మత్స్య=చిత్తము ఆజ్ఞాబద్ధుఁడ
అంజ—ఇంక నేనేగెద దోర్దండీ! శలవు.
దోర్దం=మంచిది.
మత్స్య—తండ్రీ! నమస్కరించెద.

ఆంజ—శుభమగుగాక. పుత్రకా పోయివచ్చెదనిలువుము.
పాత్రస్య నిష్క్రమము.
ఆంజ— (నిష్క్రమింతురు)
యవనికజారును



తురీయాంకము—లంకలో ప్రథమస్థానము.



[ప్రవేశము. సుగ్రీవాంగద సుషేణ జాంబవంత విభీషణాదులు]

సుగ్రీ—సం దేహమేలరా! ఆంజనేయుడు కాలమాసన్నమాయె? గుహమున్న దియింకను మారుతి రాపెయ్యె కాగాణముమైయుండెనో?

[ప్రవేశము: ఆంజనేయుడు పైనుండి]

సుగ్రీ—(కౌగిలించుకొని) అన్నా! మారుతీ! ఐయశ్శీనాహాసమాప్తి యందాగాంచగలమా? కేసరిపుత్రా! దవనసుకు దక్కయితురు కుంజ్లునా? నాయనా! రామసౌమిత్రులసురక్షితముగ నొప్పితివిగదా?

ఆంజ—తాతా! జాంబవంతా! శ్రీరాముని బాణాసనముకు నిక్కునాను చేతను బూనివచ్చేను సూక్ష్మతముగంగైకొనియే వచ్చితిని

సుగ్రీ—మారుతి! లంకలోనన్నిచ్చిన రాక్షసనశానమూతియు సమస్తముగనుడివి మానిసులకువివరించనన్నుము.

ఆంజ—అయ్యా! నాలుగోలు ముక్కయుతినారాజాతులుడగు మన్నెవల్ల గూఢముగానవాతినీళ్ళ బోయిన చ్ఛిన్నమొందిమూతినిసాహసంబునకిచ్చిమీపొందినిసవెన్నపవళింపుచ "ఆంజనేయతమూసాహే" అనిబల్కనాతిని కేటుబుత్తుండెవని నావిసరుసలుని వారించి పిమ్మటనాతిసాయంబున నేలంకిజొచ్చి అందనేకని కక్కసులసుకక్కడంచి సురిలదోర్దండిసాయంబున రామలక్ష్మణులున్న కాళికాలయము కమసుంజనీమాదేవిని ప్రార్థించి ప్రసన్నురాలగునటులఁజేసికొని యామమెచేసైరావణునిగుట్టెరింగి

కదనంబున లంకాధీశునితోసహా ముక్కుడిరక్కసిమూకల గుట్టలుగుట్టలుగ గొట్టిబీనుంగుబెంటలగునట్లు జేసివిజయమంది తిని. కానిమైరావణుండు మడియక నన్నుజాలక స్తినొందించి నాడు.

అంగ—ఆంజనేయా! వీర శిఖామణివనపికే చెల్లును మారుతీ! రామసౌమిత్రులింకను తెలివొందరు కారణ మేమై యుండును? అల్లదిగోసూర్యోదయముం గూడ నగుచున్నదే?

ఆంజ—అంగదా! మాయ పొడిచే మైకమందిన యారఘువీరులు సూర్యోదయా నంతరము తెలివొందగలరు తొందరొందకుము.

(అంత సూర్యోదయ కాంతి గాన్పించును)

[రామ లక్ష్మణులు పెట్టెనుండిలేతురు] (లోనపెద్దధ్వని)

రాము— (కోపముతో)

ఉ రావణ! సంగరస్థలిన రాసరిం బోరుచు నేడ బోయితో కావరమేడం బోయె? నీత కాండము లెచ్చటికేగె? నిప్పునిం బ్రోవగశంకరాబ్జజులు భూరిబలాఢ్యులు నన్నువచ్చినన్ భూవరుడీ రఘూద్వహుండు! బాదిమొనర్చక మానునేవెసన్

(వానరులందరు భయ సంభ్రమములతో)

యినకులాగ్రగణ్యా! రాఘవేంద్రా! రావణుండిందు లేడు. పలాయితుండయ్యె శాంతించుడు శాంతించుడు.

రాము--ఎమీ! రావణుండిందు లేడా! పలాయితుండయ్యెనా?

లక్ష్మ—అగ్రజా! ఇంకజాగొనరించక యుద్ధమునకు సన్నద్ధులగుట మేలు-

రాము=వనౌకసులారా! ఇంక కాలహరణ మొనర్పరాదు. యుద్ధమునకు లెండు దశకంఠుని యిక క్షమింప రాదు.

[వానరులు—ముకులితహస్తులై] చిత్తము తమయాజ్ఞ

రాము. రెండుపోదము. లక్ష్మణారమ్ము.
లక్ష్మ--చిత్తము. వానరసులారా! రండు.

[వరుసగా నిష్క్రమింతురు]
[యవనిక జారును.]

పంచమ రంగము రావణుని లంక.

ప్రవేశము: రామ, లక్ష్మణ, విభీషణ, ఆంజనేయాది వానరులందరు?

రాము- హనుమత్సుగ్రీవాంగదాది వానరప్రముఖులారా! ఇప్పటికి రావణ వధకూడనైనది నారము లోకు లెల్లరు నిశ్చింతగ జీవించెదరు మీకు మునిజనంబుల కేమియు ముప్పులేదు.

ఆంజ—దేవా! సంకల్పసిద్ధులగు మీకేకొరంత? సర్వమును మీ మహిమయేగదా?

రాము—మారుతీ! ఆట్లనకుము దుష్టులను జంతుబలముతో జని లేదు. వారి దురాగతమే వారిని యీడ్చి మృత్యుదేవతకొ సంగెను.

విభీ— దేవవారి వాక్యములెల్ల సత్యములు

సుగ్రీ—దేవా! జాగేల? అయోధ్యంజేరవలదా?

రాము—విభీషణుని లంకకు పట్టాభిషేక మొనర్చవలెనుగదా అటుపైని అయోధ్యాపుర ప్రవేశము.

సుగ్రీ—చిత్తముఅటులైన జాలమేల? పట్టాభిషేక మంటపముంజేరి విభీషణుని లంకకు నేతగంజేయుదు. మేమును తగు కార్యము లాచరించెదము. ఆర్యా! విభీషణా! నీపై నపవాదు మోపి నిన్నెతంతో బాధించిన యీవానరులెంత దుష్టాత్ములు! ఎంతనీచాత్ములు? ఎంతక్రూరాత్ములు! అయ్యో! నిన్నిట్లు సాధించి బాధించిన యీబుద్ధిహీనులైన వానరులకెల్ల తగిన శిక్షవిధించి మామన్ననలంద వేడుచున్నారము మరియు

నీయింగితం బెఱుఁగలేక పరమభక్తుఁడవని యెంచక మీ యాపరాధ మొనర్చిన మాతప్పిద మెట్లు బాపిపోవును? మమ్మెల్లఁ గ్షమింప వేడెదము(వానరులు పదములపైఁ బడుదురు.)

విభీ=వానరులారా! ఇందు మీ కోసమేమిగలదు? అంతయు విధికృతము. అది తప్పింప నేరితరము? మీ మనములందుఁ గల కళంకముల మానుఁడు. ముందు కార్యమాలోచింపుఁడు.

రాము-తరుచరేంద్రులారా! ఏలయాజాలము? ఇంక నాగుపీఠి పట్టాభిషేకమంటపముఁ జేరవలెను. ఇది నే శుభముహూర్తము విభీషణా! రమ్ము పోదము

విభీ-చిత్తము.

(నిష్క్రమింతురు.)
(యవనిక జారును.)



షష్ఠమరంగము—పట్టాభిషేకమంటపము.



[ప్రవేశము: రాము, లక్ష్మణ, వానరులు, పురజనులు,]
విభీషణుఁడు [సింహాసనముపైఁ గూర్చుండును]

లక్ష్మ—(కర్పూరము వెలిగించి)

మంగళమహాశ్రీవృత్తము.

మంగళము రామునకు ♦ మంగళము మారుతికి ♦ మంగళము వానరులకంతకున్

మంగళము భక్తులకు ♦ మంగళము వకానులకు ♦ మంగళము రాచతతికెల్లన్

మంగళము భూమిగల ♦ మానినులకెల్ల శుభ ♦ మంగళము ప్రజలకతివేడ్కన్

మంగళము పండితసమాజమునకందఱకు ♦ మంగళము ♦ మంగళమహాశ్రీ.


(ఆకసము) తథాస్తు! తథాస్తు! అట్లే యగుగాక.

రాము—లంకాపురీనివాసులారా

చం. కలకలమారి దుర్వ్యసనగర్వ ! నిశాచరవృత్తి నడంచగా దని
ఖ్యలగి లసస్యములివి గల ♦ నింపుగ పంటలు సంగగాతసా
సరము నభూపులాత్మజుల ♦ దాటక ప్రజల బుత్రులుగాతయే
యలజడిలేక సల్లిరిగి ♦ నైక్యముగా జరియుంత్రుగా వృతన్.

(తెరలో) తథాస్తు ! తథాస్తు !

యవనికజారును.



—* గద్య *—

ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్ష లబ్ధకవిత్వ భారద్వాజస గోత్ర
ఆశ్వలాయనసూత్ర గూడూరు వంశ పయోధి ... రాకా
సుధాకర మల్లేశ్వర పౌత్ర నిరంతర శివారాధన వేంకట
శివ కవీశ్వరాంబ మాణిక్యా సుపుత్ర సుజనవిధేయ
కోటేశ్వర నామధేయ ప్రణీతంబై

శ్రీ.

మారుతీ మైరావణ సంగ్రామము పంచమాంకము

సంపూర్ణము.



పురూరవ

క్రొత్త నాటకము!   హార్మొని మట్లు!!

గిల్టు పేప !!!

రు 140

ఇది క్రొత్తనాటకము. అనేకులచే కొనియాడబడినది. పద్య గద్యములు ముద్దులు మూటగట్టును. హార్మొనీ ట్యూన్లు గలవు. ప్రదర్శనార్హము. పఠనీయానుకూలము.

వచ్చుచున్నది!   క్రొత్తనాటకము!!   వచ్చుచున్నది

సీ తా క ళ్యా ణ ము.

దశరథునివేట, యజ్ఞదత్తునివధ, మునిదంపతుల విషాదము, దశరథునిశాపము, మునిదంపతుల మృతి, దశరథునివగవు, పుత్రకామేష్టి, రామలక్ష్మణ భరతశత్రుఘ్నుల జననము, కౌశికుని యాగమనము, రామునికోరుట, దశరథుఁడు దుఃఖించుట, రామలక్ష్మణులను వానివెంట పంపుట, సుబాహునివధ, అతని వృత్తాంతము, తాటకవధ, దాని వృత్తాంతము, అంగ, మలద, కరూశదేశముల చరిత్ర, అహల్యాశాపవృత్తాంతము, అహల్యామోక్షణము, గౌతమునిగూడుట, ఇంద్రునిశాపము, అతనివృత్తాంతము, శాపముచే అండవిహీనుడయి దేవతలకడకేగి యసత్యవాక్యముల వారలనమ్మించి మేషవృషభముల ధరించుట, శివధనుర్భంగము, సూర్యచంద్ర వంశక్రమము, సీతాకళ్యాణము, పరశురామ గర్వభంగము మున్నగు నూతన విషయము లిదివఱకు ప్రచురించిన సీతాకళ్యాణములకన్న కొన్నిచేర్చి ముద్రించుచున్నారము. చక్కనిసాంగ్సు, పద్యగద్యములు. వెల రు ***1-0-0***